


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 17 జూలై 2025 | 13 పేజీలు


# నామినేటెడ్ పదవుల భర్తీపై నిస్సత్తువ..

## స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం తప్పదా ?

- త్వరలో విడుదల కానున్న స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్
- పార్టీ పదవులపై గంపెడు ఆశలతో నాయకులు
- నామినేటెడ్ పదవుల భర్తీపై నేతల్లో అసంతృప్తి

2లో

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడిచినా నామినేటెడ్ పదవుల భర్తీ పూర్తిగా జరగకపోవడంతో కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఎన్నికల సమయంలో పార్టీ గెలుపుకు కృషి చేసిన వారే నేడు పదవుల కోసం ఎదురు చూస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రభుత్వం ఏర్పడి కొద్దిమందికి మాత్రమే రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ పదవులు దక్కాయి. కొన్ని జిల్లాల్లో తాత్కాలికంగా కొందరిని నియమించినా, అవి మొత్తం నామినేటెడ్ పోస్టుల్లో చిన్న శాతం మాత్రమే. మండల స్థాయి, గ్రామ స్థాయిల్లో కార్యకర్తలకు పదవులపై ఎలాంటి స్పష్టత లేకపోవడంతో పార్టీ శ్రేణుల్లో తీవ్ర నిరాశ వాతావరణం నెలకొంది.



### ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క
- మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తుంది
- వ్యాపారవేత్తలుగా ఎదిగి పదిమందికి ఉపాధి కల్పించాలి
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న మంత్రులు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



ప్రభుత్వ అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. బుధవారం పెద్దపెల్లి పట్టణంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల మైదానంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబుతో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ (మిగతా 2లో)



### కేటీఆర్ చేతిలోకి

## సింగరేణి టిబిజికెఎస్ యూనియన్

- కవిత లేకుండానే కోల్ బెల్ట్ యూనియన్ నాయకులతో కెటిఆర్ సమావేశం
- ఇంఛార్జిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
- తిరిగి పూర్వవైభవంపై పట్టుకు ప్రయత్నాలు

సూర్య సెంటినరీకాలనీ 8లో



### తిమ్మాపూర్ మండలంలో

## కిడ్నాప్ కలకలం

- బాలిక కిడ్నాప్‌కు యత్నం

సూర్య తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట గ్రామంలో ఏడేళ్ల బాలికను కిడ్నాప్ చేసి డబ్బు డిమాండ్ చేసేందుకు గుర్తు తెలియని వ్యక్తి చేసిన ప్రయత్నం విఫలమైంది. ఈ ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యుల (మిగతా 2లో)



# నామినేటెడ్ పదవుల భర్తీపై నిస్సత్తువ..

## స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం తప్పదా?

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

**- వాయిదాపడుతున్న నామినేషన్లు... పెరుగుతున్న అసహనం**

తాజాగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల నియామకాలు జరిగినా, వాటిలోనూ పలుచోట్లకు సంబంధించి జిల్లాల ఆశావహులకు నిరాశే ఎదురైంది. అదే విధంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ (%ణజజ%), నగర కాంగ్రెస్ కమిటీ (%జజజ%) అధ్యక్ష పదవులపై కూడా తుదినిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లోనే ఉంచినట్టు సమాచారం. ఇప్పటికే %ూజజ% వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో పదవుల కోసం జాబితా సిద్ధం చేయాలని ఆదేశించినప్పటికీ, ఆ జాబితా ప్రకారం నియామకాలు జరగలేదు.

**- స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ముంచుకొస్తుండటంతో...**

రాబోయే కొన్ని వారాల్లో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశముండటంతో, ఇప్పుడు నామినేటెడ్ పదవుల ప్రక్రియపై బ్రేక్ పడే ప్రమాదం కనిపిస్తోంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తే ఇక ఆ పదవుల ప్రకటన వాయిదా పడే అవకాశమే ఎక్కువ. ఈ నేపథ్యంలో క్యాడర్ తీవ్ర అసంతృప్తితో గడుపుతోంది.

**- క్షేత్రస్థాయిలో ప్రభావం ఏంటి?**

మండల స్థాయి కార్యకర్తలు ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో కాంగ్రెస్ పట్ల నమ్మకం పెరిగేలా పనిచేయాలంటే, వారికి కొంతగానైనా గుర్తింపు లభించాలి. కానీ పదవుల విషయంలో జరుగుతున్న ఆలస్యం వల్ల, చాలా మంది పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. మళ్లీ ఎన్నికల సమయంలోనే ప్రత్యక్షమయ్యేలా పరిస్థితి మారుతోంది. ఇది పార్టీ పునాది బలహీనపడటానికి దారితీసే ప్రమాదం ఉంది.

**- బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అలా... ఇప్పుడు ఇలా...?**

గతంలో బీఆర్ఎస్ హయాంలో ఏ పదవీ రాలేదన్న ఆక్రోశంతో కాంగ్రెస్ లో చేరిన నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు అదే పరిస్థితిని ఎదుర్కొంటుండటమే కాకుండా, అధిష్టానంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే వారికి పదవుల ద్వారా ప్రోత్సాహం కలిగించాలి అన్న ఆశ నెరవేరకపోవడం బాధాకరం.

**- ఎన్నికల ముందు పదవుల భర్తీ అవసరం**

"నామినేటెడ్ పదవుల భర్తీ ఆలస్యం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ శక్తిని ఉపయోగించుకునే అవకాశం కోల్పోతున్నాం. స్థానిక ఎన్నికల ముందు ఇదే విధంగా కొనసాగితే, ప్రతిపక్షాలు దూకుడు పెంచే అవకాశం ఉంది. కనీసం ఎన్నికల షెడ్యూల్ వెలువడే ముందు కీలక నియామకాలు చేసి కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపాలి" అని నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. నామినేటెడ్ పదవుల విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఇకనైనా శీఘ్ర నిర్ణయం తీసుకొని మండల, జిల్లా స్థాయిల్లో పదవుల ప్రకటన చేస్తేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ లక్ష్యాన్ని సాధించగలదు. లేకపోతే క్షేత్ర స్థాయిలో ఉన్న అసంతృప్తి ఓటింగ్‌కు ప్రతికూలంగా మారే ప్రమాదం మిగిలే అవకాశం ఉంది.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలి

(మొదటి పేజి తరువాయి)

కోయ శ్రీహర్ష లతో కలిసి పాల్గొన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు చెక్కులను, లోన్ బీమా ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేశారు. మహిళల ఆధ్వర్యంలో నడిపించబోయే 9 ఆర్టీసీ అద్దె బస్సులను మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు గా చేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వారికి ప్రాధాన్యతనిస్తూ మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి వారిని కోటీశ్వరులు చేయుటకు మహిళా శక్తి క్యాంటీన్లు పెట్రోల్ బంకులు, బస్సులను కొన్ని అద్దెకివ్వడం, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లు మొదలైన పథకాలకు బ్యాంకు రుణాలు అప్పు తీసుకున్న వ్యక్తులకు రుణ బీమా, ప్రమాద బీమా పథకాలను అమలు చేస్తూ మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. 60 సంవత్సరాల దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నామని అన్నారు. గత ఏడాది కంటే 2024-25 సంవత్సరంలో 6 వేల కోట్ల అధికంగా రుణాలు తీసుకున్నామని తెలిపారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 75 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 4గురు మహిళ సభ్యులకు కుటుంబాలకు 10 లక్షల రూపాయల చొప్పున చెక్కులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. దసరా, దీపావళి పండుగకు ప్రభుత్వం ఉచితంగా చీరల పంపిణీ కోసం చర్యలు తీసుకుంటుందని తెలిపారు .మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదగాలని,10 మందికి ఉపాధి కల్పించాలని అన్నారు. సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ఇప్ప నూనెతో లడ్లు తయారు చేసి పంపిణీ చేస్తే ప్రధాన మంత్రి సైతం మనకి బాత్ లో పొగిడారని అన్నారు.



జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని అన్నారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయల మహిళలకు వడ్డి లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.
మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ



సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు.కేంద్ర ప్రభుత్వంతో విధానపరమైన చర్చలు జరిపి గోదావరి, కృష్ణ నది జలాల్లో మన హక్కులు కాపాడేందుకు, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. తెలంగాణకు రావలసిన ఒక నీటి బొట్టు కూడా వదలబోమని తెలిపారు. బనక చర్ల ప్రాజెక్టు ను అనుమతించబోమని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం మరోసారి ప్రవేశపెట్టిందని, మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి.దివ్య,జిల్లా అదనపు కలెక్టర్ లు పి.వేణు, జే. అరుణ శ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జెడ్పీ సిఈఓ నరేందర్, డిఆర్డిఓ ఎం. కాళిందిని, డిపిఓ వీర బుచ్చయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మండలంలో కిడ్నాప్ కలకలం

(మొదటి పేజి తరువాయి)

సమాచారం ప్రకారం, గ్రామానికి చెందిన బాలిక (7) ఒకటో తరగతిలో చదువుతోంది. మంగళవారం ఉదయం పాఠశాలకు వెళ్లిన బాలిక సాయంత్రం ఇంటికి తిరిగివచ్చింది. అనంతరం బహిర్భూమి అవసరానికి ఇంటి సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి వెళ్లి తిరిగి రాలేదు.తన కుమార్తె కనిపించకపోవడంతో ఆమె తల్లి కొడుకును వెంటబెట్టుకొని వెతకడం ప్రారంభించింది. పొదల మధ్య నుంచి అరుపులు వినిపించడంతో అక్కడికి పరుగెత్తిన తల్లి, ఓ గుర్తు తెలియని వ్యక్తిని పరారవుతుండగా గమనించింది. అక్కడే ఉన్న బాలికను తన వద్దకు తీసుకొచ్చి వివరాలు అడిగిన తల్లికి, బాలిక పలు విషయాలు తెలిపింది. ఓ వ్యక్తి తన మెడపై కత్తి పెట్టి కిడ్నాప్ చేసి, ఆమె తల్లిదండ్రుల నుంచి లక్ష రూపాయలు డిమాండ్ చేసేందుకు ప్రయత్నించాడని వివరించింది.ఈ ఘటనపై బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్ఎండి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.



# స్వయంభూ శ్రీశ్రీశ్రీ తాపాల లక్ష్మీ నృసింహ స్వామి వారి

# 21వ అధ్యయన బ్రహ్మోత్సవాలు

**- తేదీ03-08-2025 (ఆదివారం) నుండి 09-08-2025 (శనివారం) వరకు**

సూర్య తిమ్మాపూర్

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ గ్రామంలో గల స్వయంభూ శ్రీశ్రీశ్రీ తాపాల లక్ష్మీ నృసింహ స్వామి వారి 21వ అధ్యయన బ్రహ్మోత్సవాలు తేదీ03-08-2025 (ఆదివారం) నుండి 09-08-2025 (శనివారం) వరకు ఆలయ కమిటీ, అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారి ఆదేశానుసారంగా ప్రతి సంవత్సరం నిర్వహించబడే బ్రహ్మోత్సవాలు ఈ సంవత్సరం మరింత వైభవోపేతంగా, భక్తిశ్రద్ధలతో జరగనున్నాయి. ముఖ్య కార్యాక్రమాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి:
03-08-2025 (ఆదివారం) బ్రహ్మోత్సవాల ప్రారంభం ఉదయం నుండి మంగళవాద్యాలతో ఘనంగా ప్రారంభం.
05-08-2025 (మంగళవారం)
రక్షాబంధనం, గరుడ పటాధివాసం, యజ్ఞం ప్రారంభం స్వామివారికి ప్రత్యేక పూజలు. 06-08-2025 (బుధవారం)
హెూమం, 24 గంటల నిరంతర భజన కార్యక్రమం సాయంత్రం నుండి భక్తులు పాల్గొనవచ్చు.
07-08-2025 (గురువారం) మధ్యాహ్నం 12:15 నిమిషాలకు (అభిజిత్ లగ్నంలో) శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి కళ్యాణ మహెూత్సవం
అనంతరం సామూహిక అన్నదాన కార్యక్రమం సాయంత్రం 6:00 గంటలకు లక్ష్మీపూజ, సామూహిక కుంకుమార్చనలు, హెూమం, నిత్యపూర్ణాహుతి
08-08-2025 (శుక్రవారం) ఉదయం 9:00 గంటలకు శ్రీ సుదర్శన నారసింహ హెూమం
09-08-2025 (శనివారం) ఉదయం 9:00 గంటలకు శేషహెూమం, మహాపూర్ణాహుతి, బలిహరణం, చక్రతీర్థం, ఆరగింపురాత్రి 7:00 గంటలకు %-% శ్రీ పుష్పయాగం, ద్వాదశ ఆరాధన, సప్తవర్ణనములు, ఉద్వాసన బలి, గ్రామ బలి, ఏకాంతసేవ నిర్వహించబడును. ఈ బ్రహ్మోత్సవాలకు సమీప గ్రామాల నుండి భక్తులు పెద్దఎత్తున విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులవ్వవలసిందిగా ఆలయ కమిటీ, అర్చకులు అహ్వానిస్తున్నారు.
అన్నదాన కార్యక్రమాలలో భాగస్వాములై బహుళంగా దాతలు పాల్గొనగలరని కోరుతున్నారు.

# ఎం.ఎస్.ఆర్ సతీమణి సుగుణాదేవి మృతి పట్ల సంతాపం తెలిపిన మాజీ మేయర్

సూర్య కరీంనగర్

పీ.సి.సి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి, కరీంనగర్ మాజీ పార్లమెంట్, శాసనసభ్యులు స్వర్గీయ ఎం. సత్యనారాయణ రావు సతీమణి సుగుణాదేవి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాననీ బీజేపీ నాయకుడు, మాజీ మేయర్ వై. సునీల్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయాల్లో ఎం.ఎస్.ఆర్ విజయాలకు అండగా నిలిచిన గుణవంతురాలు సుగుణాదేవి . వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

గురువారం 17 జూలై 2025



# అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలో గ్యాస్ కనెక్షన్లు

- విద్యార్థుల సంఖ్యకనుగుణంగా డెస్క్ బెంచీలు ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- మారుపాకలోని ప్రభుత్వ స్కూళ్లలో ఆకస్మిక తనిఖీ

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలో గ్యాస్ కనెక్షన్లు అందుబాటులోకి రానున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలోని అంగన్వాడి, ప్రీప్రైమరీ, ప్రైమరీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి శుభ్రం చేయించాలని పంచాయత్ సెక్రటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. బడి బాట కార్యక్రమంలో ఏమి చేశారని ప్రశ్నించారు. ప్రైమరీ స్కూల్లోని తరగతి గదిలో విద్యార్థుల బెంచీలు సరైన క్రమంలో ఏర్పాటు చేసి వారికి వీలైనంత సువిశాల గదిని కేటాయించాలని, రంగులు వేయించాలని సూచించారు.



**- ఉపాధి హామీ కింద ప్రహరీ గోడ నిర్మించాలి**

ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డెస్క్ బెంచీలు లేకపోవడం గమనించి వెంటనే ఇతర పాఠశాలల్లో అధికంగా ఉన్న వాటిని ఇక్కడికి వెంటనే తెప్పించి, ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలకు సరైన ప్రహరీ ఉపాధి హామీ కింద నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

**- సైన్స్, సోషల్, మ్యాథ్స్ పాఠాలు బోధన**

విద్యాలయంలోని 8,9,10 విద్యార్థులకు సైన్స్, సోషల్ మ్యాథ్స్ పాఠాలు బోధించారు. విద్యార్థుల ను ప్రశ్నలడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు సరైన విధంగా విద్యాబోధన చేయవలసిందిగా ఉపాధ్యాయులకు ఆదేశించారు.

**- లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలి**

అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల బరువును చెక్ చేశారు. పాఠశాల పరిసరాలు మొత్తం కలియ తిరిగి పరిశుభ్రంగా లేకపోవడం గమనించి వెంటనే శుభ్రం చేయించాలని పేర్కొన్నారు. అంగన్వాడి భవనం వాటర్ లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వంటగదిని ఆహార పదార్థాల నాణ్యత ను పరిశీలించారు.



# విద్యుత్ కోతలకు నిరసనగా రైతుల ధర్నా...

- ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు - సుమారు గంటపాటు ప్రధాన రహదారిపై బైఠాయింపు
- నాణ్యమైన విద్యుత్తు అందించాలని డిమాండ్

**సూర్య, గంభీరావుపేట**

విద్యుత్ కోతలకు నిరసనగా బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ప్రధాన రహదారిపై బైఠాయించడంతో గంటపాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వరి పంటలు సాగు చేసే సమయంలో లో వోల్టేజ్ సమస్యతో, విద్యుత్ కోతలతో నష్టపోతున్నామని రైతులు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సెస్ పాలకవర్గం నిర్లక్ష్యంతో లో వోల్టేజ్ కరెంటు సరఫరా చేయడంతో



మోటార్లు కాలి పోతున్నాయని ఆరోపించారు. నిరంతరంగా వ్యవసాయానికి విద్యుత్తును సరాఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సమయపాలన లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నారని సంబంధిత శాఖ అధికారులతో అడిగితే సరైన సమాధానం చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోతలు లేకుండా నిరంతరంగా విద్యుత్తును సరాపరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి సిబ్బందితో కలిసి రైతులను శాంతింప చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గంట అశోక్ గంట శ్రీనివాస్ ప్రసాద్ రెడ్డి కమలాకర్ రెడ్డి కిరణ్ శ్రీనివాస్ దేవయ్య రమేష్ లతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

**- 18గంటలు విద్యుత్ సరఫరా..**

రైతులకు నాణ్యమైన విద్యుత్తును 18 గంటలు సరాపర చేస్తామని ఆనంద్ రైతులకు హామీ ఇచ్చారు.దింతో రైతులు ధర్నా విరమించారు.

## మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరికలు

**సూర్య,ఇల్లంతకుంట**

మండలంలోని తిప్పాపూర్, గాలిపల్లి, జవారిపేట గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ సర్పంచ్ దమ్మని లక్ష్మి లక్ష్మణ్, మాజీ సర్పంచ్‌లు బొల్లవేని మంజుల -రమేష్, ఉప సర్పంచ్, కోడిముంజ తిరుపతిలు గాలిపల్లి మాజీ సర్పంచ్ అరుకుటి విజయలక్ష్మి-మల్లేశం, న్యాత పోశయ్య, జవారిపేట మాజీ సర్పంచ్ పల్లె శ్రీలత-రాజశేఖర్‌లు చేరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఉట్కూరి రమణారెడ్డి, గుడిసె ఐలయ్య, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి, మాజీ ప్యాక్స్ ఛైర్మన్ ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మామిడి సంజీవ్, మానకొండూర్ నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, సినియర్ నాయకులు చిట్టి ఆనంద రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి, మాజీ ఎంపిటిసి తీగల పుష్పలత, బెజ్జంకి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## హాస్టళ్లలో కీటక నివారణ కార్యక్రమం విజయవంతం

**సూర్య, వేములవాడ**

విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చురుకైన చర్యలు చేపట్టారు. ఈ మేర కు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.రజిత ఆదేశాల



మేరకు వేములవాడ మండల పరిధిలోని ప్రధాన హాస్టల్లో కీటక నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ గర్ల్స్ హాస్టల్, బీసీ బాయ్స్ హాస్టల్, ఎస్సీ గర్ల్స్ హాస్టల్‌లలో ఆల్ఫా సైఫర్ మెత్రిన్ అనే శక్తివంతమైన కీటకనాశక మందును స్ప్రే చేసారు. గదులు, మెట్లదారులు, వాష్ రూములు, డైనింగ్ హాల్స్ వంటి అన్ని ప్రాంతాల్లో క్రమబద్ధంగా మందు పిచికారీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్లు మోహన్, లింగం, ఆరోగ్య పర్యవేక్షకులు గంగమరాజు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు మరియు హాస్టల్ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ హాస్టళ్లలో ఉన్న విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా కీటక నివారణ చర్యలు చేపట్టడం ఎంతో అవసరమన్నారు. ఇది ప్రొఫిలాక్టిక్ చర్యగా ఉంటుందని, భవిష్యత్తులో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల ముప్పు నివారించవచ్చని వారు పేర్కొన్నారు.

## గౌడ సంక్షేమ సంఘం (సెటిలర్స్) ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

- బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ ప్రత్యేక పూజలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని గౌడ సంక్షేమ సంఘం (సెటిలర్స్) ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట భైరగోని రమేష్ గౌడ్,రంగు వెంకటేష్ గౌడ్,సంఘం అధ్యక్షులు ఎల్లాగౌడ్, ప్రధాన కార్యదర్శి వెంగళ శ్రీకాంత్ గౌడ్, రవిచంద్ర గౌడ్, కరుణాకర్, పులి రాజు గౌడ్, వెంకటేశ్వర్లు, అరుణాద్రి, బాలసాని తిరుపతి గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## హరిత సేనలో మొక్కలు నాటిన పర్యావరణ ప్రేమికుడు

- కొండ శంకరయ్య

**సూర్య, బోయినపల్లి**



గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన హరిత సేనలో భాగంగా బోయినపల్లి మండలం తడగొండలో వరుణ దేవుడు కరుణించి పంటలకు సకాలంలో వర్షాలు కురవాలని కోరుతూ కొండ శంకరయ్య ఇంటి ఆవరణలో రైతులతో కలిసి మొక్కలు నాటరు. చెట్లు ఎంత ఎక్కువ ఉంటే అంత పర్యావరణం బాగుంటుంది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటితేనే సరైన సమయంలో వర్షాలు కురుస్తాయని ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు బుర్ర రాజు, ఉపాధ్యక్షులు చేపూరి వీరయ్య, ముదం కమలాకర్, సింగరి మధు, హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహానంది" అవార్డు గ్రహీతకు ఘనసన్మానం..

- మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణకాంత్ యాదవ్

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బొంగు మల్లేశం యాదవ్‌ను గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండల కమిటీ బుధవారం ఘనంగా శాలువాలతో సన్మానించారు. మల్లేశం యాదవ్ ఇటీవల తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో మహా నంది అవార్డు సొంతం చేసుకున్నాడు. దీంతో యాదవ మండల కమిటీ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోగు లింగం యాదవ్, పెద్దవేణి వెంకట్ యాదవ్, కొండి దేవేందర్ యాదవ్, ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్, అగ్గతి పోచయ్య యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శ్రావణ్ యాదవ్, రాజు యాదవ్, మల్లయ్య యాదవ్, అన్వేష్ యాదవ్, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి ఎంపీడీవోగా బీరయ్య బాధ్యతల స్వీకరణ...

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బీ.బీరయ్య బాధ్యతలను చేపట్టారు. ఇప్పటి వరకు ఇన్చార్జి ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఎండి అబ్దుల్ వాజిద్ ముస్తాబాద్కు వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే ప్రజలకు అందేలా కృషి చేస్తానని అన్నారు.

## కులవృత్తులకి ప్రోత్సాహం అందించడంలో
# రాష్ట్ర ప్రభుత్వం విఫలం
### - బిసి ఆర్డినేన్స్ కేవలం స్థానిక ఎన్నికల స్టంట్ మాత్రమే

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కులవృత్తులకు ప్రోత్సాహం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బిసి ఆర్డినెన్స్ కేవలం స్థానిక ఎన్నికల స్టంట్ మాత్రమే అని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ విమర్శించారు.బుధవారం జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 20 నెలల తర్వాత ఆర్డినేన్స్ తీసుకొచ్చి, బిసిల కోసం గొప్పగా చేశామనడం సిగ్గుచేటు అని బిసిలను మోసం చేసే కుట్ర ఈ ఆర్డినేన్స్ అన్నారు.అసెంబ్లీలో బిల్లు పెట్టక ఆర్డినేన్స్ తేవడం ఎందుకు? మొదట్లోనే ఆర్డినేన్స్ తెస్తే



అయిపోయేది కాదా? అని ప్రశ్నించారు.పదేళ్ల పాలన బీఆర్ఎస్ పార్టీ బీసీల పాలన ప్రభుత్వం అని, ఎం బిసిలకు రూ 1000 కోట్ల నిధులు కేటాయించారు కేసీఆర్, బిసిలలో ఉన్న అనేక కులాల కుల వృత్తులకు మనుగడ, ఊతం ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ అన్నారు. ఓట్ల కోసం, సీట్ల కోసం ఇష్టరీతిన హామీలు ఇచ్చారు. ఆర్డినేన్స్ లు న్యాయపరంగా చెల్లుబాటు అయ్యే పరిస్థితి లేదు అన్నారు.ఈ సమావేశం లో అర్బన్ మండల అధ్యక్షులు తుమ్మ గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షుడు వొళ్ళం మల్లేశం, మాజీ ప్రజాప్రతినిధులు బుర్ర ప్రవీణ్ గౌడ్, నాడెపు శంకర్, ఎల్ల రాజన్న, మాజీ ఏఎంసీ డైరెక్టర్ దయాల మల్లారెడ్డి, సీనియర్ నాయకులు చింతల గంగాధర్, పట్నం అనురాధ, గంగిపెల్లి వేణు, నీలి ప్రతాప్, హరీష్, పెండెం గంగాధర్, భూమేష్‌లతో పాటు బిసి ప్రతినిధులు తదితరులున్నారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపులో భాగంగా
## నమస్తే డే కార్యక్రమాన్ని నిర్వహించిన మున్సిపల్ కమీషనర్

**సూర్య కోరుట్ల టౌన్**




కోరుట్ల పుర పాలక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నమస్తే ప్రోగ్రాంలో భాగంగా బుధవారం నమస్తే డే (నమస్తే డే) కార్యక్రమాన్ని కమీషనర్ రవీందర్ నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు వేస్ట్ పిక్చర్‌కి ఆయుష్మాన్ భారత్ కార్డు కోసం ఈ కేవైసీ చేయించడం జరిగింది.అలాగే పారిశుద్య కార్మికులకు పి.పి.ఈ వ్యక్తిగత రక్షణ పరికరాలు (పర్సనల్ ప్రొటెక్టివ్ ఈక్వయిప్మెంట్స్) గురించి అవగాహన కల్పించడంతోపాటు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ కూడా వీటి గురించి అవగాహన కల్పించి వారికి వ్యక్తిగత రక్షణ కిట్స్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్య కార్మికులు,సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ వారి విధులు నిర్వహిస్తున్నప్పుడు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ కిట్స్ ధరించాలని తెలపడం జరిగింది.సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్,వేస్ట్ పిక్చర్, ఆయుష్మాన్ భారత్ కార్డు తీసుకోవాలని దానివల్ల లైఫ్ ఇన్సూరెన్స్ లాంటివి లాభాలు పొందుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్,అశోక్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్,సానిటరీ జవాన్లు,పారిశుద్య కార్మికులు,సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లు పాల్గొన్నారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపులో భాగంగా
## స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళా

**సూర్య కోరుట్ల టౌన్**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైజింగ్ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ సూచనలతో బుధవారం కోరుట్ల మున్సిపల్ లోనీ స్వశక్తి మహిళాభవన్‌లో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళా నిర్వహించడం జరిగింది.ఇందులో మెప్మా ఆర్పీలు,మహిళా సంఘాల సభ్యులు తయారు చేసినటువంటి తినుబండారాలు,ఇతర పదార్థాలను స్టాల్స్ లా ఏర్పాటుచేసి విక్రయించడం జరిగింది. పలువార్డులలో తడి చెత్త,పొడి చెత్త,హానికార చెత్త, ప్లాస్టిక్ నిషేధం గురించి మహిళా సంఘాల సభ్యులు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్,సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ అశోక్,మెప్మా టి.ఎం.సి శ్రీరామ్ గౌడ్,సి.ఓ.లు సంధ్య, గంగరాణి మెప్మా సిబ్బంది,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ సేవా సమితి ఆధ్వర్యంలో
## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం లోని ఇటిక్యాల గ్రామానికి చెందిన సామల్ల లక్ష్మీనారాయణ గుండె సమస్యతో బాధపడుతూ పేదరికంతో ఆసుపత్రి ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ సేవా సమితి సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి,లక్ష్మీనారాయణ, భార్య భాగ్యలక్ష్మి కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని,దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఏలేటి జలంధర్ రెడ్డి,అంతడుపుల లక్ష్మణ్,మోత్కూరి హరీష్ గౌడ్,దగడు వేణు, బోడుగం శ్రీనివాస్, గుండా మధు, అనుపురం శ్రీవర్ధన్ గౌడ్, పుల్లూరి రాజుగౌడ్, గోపిడి రాజు, బొడ్డం మహేందర్, కాంగ్రెస్ యూత్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ మిగులు పనులకు నిధులు మంజూరు

**సూర్య మేడిపల్లి**



మేడిపల్లి మండల కేంద్రంలో గత ప్రభుత్వ హయంలో నిర్మించిన గ్రామపంచాయతీ భవన నిర్మాణంలో మిగిలిపోయిన పనులకు 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మిగిలిపోయిన గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు బుధవారం రోజు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లోని రామాజీపేట్ జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆటపాటలు అందర్నీ అలరించాయి.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్య నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం,రమేష్,విజయ్ కుమార్,కిరణ్,యశోద,వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి,అటెండర్ శేఖర్,స్కావెంజర్ నర్సు పాల్గొన్నారు.

## ఘనంగా వీరమ్మ బోనాలు...

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో వీరమ్మ బోనాల పండగ బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని పలు వీధుల గుండా మడేళేశ్వర స్వామి విగ్రహంతో మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పులతో ఊరేగింపుగా శోభయాత్ర నిర్వహించారు. అనంతరం మహిళలు వీరమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన మండల బీఆర్ఎస్ నాయకులు

**సూర్య కోరుట్ల రూరల్**



ఇటీవలే నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సైని మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాదపర్వకంగా కలిసి ఎస్సైని ఘనంగా సన్మానించారు. కోరుట్ల మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆయనతో పాటు పెద్దాపూర్ మాజీ సర్పంచ్ కోరేపు రవి, ఐలాపూర్ మాజీ ఉపసర్పంచ్ బాబురావు, బీఆర్ఎస్ నాయకులు చిత్తారి ఆనంద్, నూట్పల్లి ముత్తయ్య అర్బన్ తదితరులు పాల్గొన్నారు అని తాజా మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య తెలియజేశారు.

## శ్రీ లలితా మాత శక్తి పీఠంలో
## శ్రీ కనకధారా శ్రీదేవి మంత్ర జప పూజ

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని శ్రీ లలితా మాత శక్తి పీఠంలో సద్గురు శ్రీ రామకృష్ణ గురూజీ ఆధ్వర్యంలో శ్రీ కనకధారా శ్రీదేవి మంత్ర జప పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా అర్చకులు రామకృష్ణ గురూజీ మాట్లాడుతూ ఇట్టి పూజ చేయడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగు పరడంతో పాటు, ఆయురారోగ్యంతో పాటు, అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్న ప్రసాదములు వితరణ చేశారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీ లలితా మాత సేవకుల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ అందించిన అధికారులు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని కోనాపూర్, పోచంపేట, ధర్మనాయక్ తండ, పెంబట్ల, పోతారం గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు స్థానిక ఎంపీడీవో చౌడారపు గంగాధర్ ప్రొసీడింగ్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు వీలైనంత తొందరగా ఇండ్ల నిర్మాణం చేపట్టి విడతల వారిగా రాష్ట్ర ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయలను పొందవచ్చునని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలకు లోబడే ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. నిబంధనకు విరుద్ధంగా ఉన్న ఇండ్ల నిర్మాణాలు ఆన్లైన్లో నమోదు కావని ఈ సందర్భంగా లబ్ధిదారులు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సలీం, నాయకులు తోడేటి శేఖర్ గౌడ్, ఏనుగుల మల్లేష్, అత్తి నేని నరేష్, పంగ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి




# మాయమాటలతో మోసం చేస్తున్న కాంగ్రెస్...

## - బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**సూర్య-పెద్దపల్లి రూరల్**

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని బిఆర్ఎస్ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ టిఎస్టిఎస్ చైర్మన్ చిరుమల్ల రాకేష్ తో కలిసి ఆయన మాట్లాడుతూ, ప్రజలు, రైతుల కష్టాల గురించి ముగ్గురు మంత్రులు మాట్లాడకపోవడం కేవలం సంబరాలకే పరిమితం కావడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500, వృద్ధులకు ఇస్తామన్న రూ.4వేల పెన్షను, 200యూనిట్ల కరెంటు, ఉచితబస్సు, తులం బంగారం, వంటి హామీలు సరిగా అమలు కావడం లేదని వారు



విమర్శించారు. అధికారంలోకి వస్తే రుణాలు మాఫీ చేస్తామని పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని నిలబెట్టుకోకుండా రైతులను మోసం చేసిందని అన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తుండటంతో రైతు భరోసా ప్రకటించిన ముఖ్యమంత్రి మిగతా రెండుపంటల రైతుభరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వర్షాలు లేక రైతులు ఆకాశం వైపు దీనంగా చూస్తున్నారని కాళేశ్వరం పంపుల ద్వారా నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సూచించారు. కేసిఆర్ మీద కోపంతో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని హితవు పలికారు. రైతుల ఓపిక నశిస్తే తెలంగాణ అట్టుడికిపోతదని హెచ్చరించారు. మంత్రుల పర్యటన సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు వంగల తిరుపతిరెడ్డి, పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, నాయకులు పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, పెద్ది వెంకటేష్, కొండయ్య రాజా, ఆర్నకొండ రాజు, ఫహీం, సలావుద్దీన్, ఆరేపల్లి సరేష్, ఉప్పు శివ కుమార్, కొమురయ్య, దరుగుల రవి, తంగళ్ళపల్లి కుమార్, ఇబ్రహీం, ఆడెపు రాజు, సుధాటి కరుణాకర్, తూముల శ్రీనివాస్, బోయిని మనోజ్, కిరణ్, దిలీప్, శ్యాం పాల్గొన్నారు.

## పదోన్నతితో స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుంది

**- సిపి అంబర్ కిషోర్ జా**

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న శ్రావణ్ కుమార్ ఏఎస్ఐగా పదోన్నతి పొందగా మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా పదోన్నతి చిహ్నాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వ హిస్తూ ప్రజల్లో పోలీస్ శాఖ పట్ల గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహిం చాలని అన్నారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తూ కాని స్టేబుల్ నుండి ఏఎస్ఐగా ప్రమోషన్ పొందిన శ్రావణ్ను ప్రత్యేకంగా అభినందించారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా గరిడే కిషన్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన గరిడే కిషన్ను ఇటీవల ఏర్పాటుచేసిన మండల కమిటీలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. బుధవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కిషన్ ను శాలువాతో సన్మానించారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కిషన్ కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకముతో నియమించిన బాధ్యతను వమ్ము చేయకుండా పార్టీ పటిష్టత కోసం రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని కిషన్ అన్నారు. ఈ సందర్భంగా బిజెపికి అకర్షితులైన యువకులు పోవరి రవి, పోవరి సందీప్, పోవరి రణదీప్, సంపంగి తిరుపతి తదితరులు బిజెపి పార్టీలో చేరినట్లు చిలువేరు సంపత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్చార్జ్ నామిని రవీందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చీర్లంచ తిరుపతి, నాయకులు అరెల్లి రమేష్, దాసరి కృష్ణ, కొత్తగట్టు నాగరాజు, పూరెల్ల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించుకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు అన్నారు. సిఐటియు జిల్లా కమిటీ సమావేశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిపెల్లి రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ముత్యంరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగులకు కనీస వేతనాలు లేక ఉద్యోగ భద్రత లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కనీస వేతనాలు అమలు చేస్తామని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలను ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. జీవో నెంబర్ 51, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఖాజా,జిల్లా కమిటీ సభ్యులు తిట్ల శ్రీనివాస్,రామచందర్, జంగాపల్లి నరేష్,పైడిపల్లి నాగరాజు,శంకర్,కనుకయ్య,నరేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రత్నాపూర్ లో "స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2025" టీమ్ పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయతీలో "స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ-2025" టీమ్ పర్యటించింది. టీమ్ సభ్యులు కొంగ జయంత్, తుమ్మ ప్రసాద్లు గ్రామంలో స్వచ్ఛ భారత్ పనులను పరిశీలించారు. ఈ సందర్శన లో భాగంగా ఇన్స్టిట్యూషన్లలో (గ్రామ పంచాయతీ భవనం, పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో) టాయిలెట్స్ నిర్వహణ, కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మాణాలు పరిశీలించడం జరిగింది. సెగ్రిగేషన్ షెడ్లో వర్మీ కంపోస్టు తయారీ, ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి వాడకం, మ్యాజిక్ సోక్ పిట్, కిచెన్ గార్డెన్ టీం సభ్యులు పరిశీలించడం జరిగింది. టీం సభ్యులను గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులతో పాటు ఎంపీడీఓ బద్రి శైలజ రాణి, మంథని డీ.ఎల్.పి.ఓ కొమ్మెర సతీష్, ఎంపీఓ దేవరకొండ ఉమేష్, పెద్దపల్లి స్వచ్ఛభారత్ మిషన్ అధికారి సిరిపురం రాఘవులు, రేణుక, ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప, ఈ.సీ మౌనిక, పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ సందేవేన జ్యోతి కుమార్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, స్వశక్తి మహిళలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలపై సమీక్ష సమావేశం

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు (గ్రామ ప్రత్యేక అధికారులు), గ్రామ పంచాయతీ కార్యదర్శులతో బుధవారం ఎంపీడీవో భాస్కరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీలలో చేపట్టే పనులపై చర్చించి సలహాలు, సూచనలు ఇచ్చారు.పారిశుద్ధ్యం,ప్లాంటేషన్కి సంబందించి ఫిట్టింగ్ పనులు, గ్రామాలలో ఫాగ్గింగ్, మంచి నీటి సమస్యలు ఉండకుండా దృష్టి సారించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఇరగేషన్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలకు 120 ఐరన్ బెడ్స్ మంజూరు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూరు గ్రామంలో ఉన్న కస్తూరి బా గాంధీ పాఠశాలకు 120 ఐరన్ బెడ్స్ మంజూరు అయ్యాయి. ఇటీవల కాలంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ సమస్యను మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష 120 ఐరన్ బెడ్స్ను డీఈఓ మాధవి ఆధ్వర్యంలో పాఠశాలకు పంపించారు. 60పైన, కింద ఉండే డబుల్, 60 సింగిల్ కాట్ ఇనుప మంచాలు పాఠశాలకు చేరాయని స్పెషల్ ఆఫీసర్ మంజుల తెలిపారు. వీటిని మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు, కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్

**సూర్య ఓదెల**



ఓదెల,కాల్వ శ్రీరాంపూర్ చివరి ఆయకట్టు వరకు రైతులకు కాళేశ్వరం కన్నెపల్లి పంప్ హౌస్ స్టార్ట్ చేసి వెంటనే నీటిని విడుదల చేయాలి అని మంత్రుల పర్యటన అడ్డుకుంటామని పిలిపు ఇచ్చిన నేపథ్యంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ ఇతర నాయకులను అక్రమ అరెస్ట్ చేసి పొత్కపల్లి పోలీస్ స్టేషన్కి తరలించారు. ఈ సందర్భంగా పై రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించ చేతగాని ప్రభుత్వం,అక్రమ అరెస్టుల తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు ఎండిపోతుంటే పట్టించుకోకుండా మీనా మేషలు లెక్కిస్తున్నారని, వెంటనే నీటిని విడుదల చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట రెడ్డి,యువత మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, మాజీ జడ్పీటీసీ రెడ్డి శ్రీనివాస్ గౌడ్,పోత్కపల్లి మాజీ సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి, నాయకులు చర్లపల్లి సురేష్ గౌడ్, కనికి రెడ్డి సతీష్,ఐరెడ్డి కిషన్ రెడ్డి,మద్దెల శ్రీనివాస్, గడ్డం అజయ్, బినవేని పరుశురాం, శనవేన మొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు నిర్వహించారు. సెంటినరీ కాలనీ నుంచి పెద్దమ్మ తల్లి గుడి వరకు బోనాలతో మహిళలు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, బిజెపి ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి, అంతర్గాం రైతులకు సాగునీరు అందడం లేదు

**- బూడిద, ఇసుక, మట్టి దందాలతో దోచుకుంటున్నారు**
**- పోలీసులు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించండి**
**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత వ్యాళ్ల హరీష్ రెడ్డి**

**సూర్య-గోదావరిఖని**



రామగుండం నియోజకవర్గంలోని పాలకుర్తి అంతర్గాం రైతులకు కనీసం సాగునీరు అందించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత వ్యాళ్ల హరీష్ రెడ్డి ధ్వజమెత్తారు. రామగుండం రాజకీయ యవనికపై అడుగుపెట్టిన ఆయన బుధవారం ఇక్కడి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రామగుండంలో అరాచక పాలన కొనసాగుతుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, తమ అధినేత కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో మంజూరైన పనులకు మాత్రమే శంకుస్థాపనలు, ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ కొత్తగా చేసింది ఏమీ లేదని చెప్పుకొచ్చారు. రామగుండం నియోజకవర్గంలో 18 నెలల పాలనలో కూల్చడాలు, స్కాములు, దందాల పేరుతో దోచుకోవడాలు.. వీటిని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించడం తప్ప కాంగ్రెస్ పార్టీ వారు చేసింది ఏమీ లేదని తేల్చి చెప్పారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని రైతులకు పంగనామం పెట్టిందని, రైతు ప్రమాదవశాత్తు చనిపోతే అతని కుటుంబానికి భరోసాగా ఉండే రైతు బీమా పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలుపుదల చేసిందని, ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు అంటూ నిరుద్యోగ యువతను, రైతులను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు అంటూ ప్రజలను మోసం చేశారని, మహిళలకు ఇస్తానన్న మహాలక్ష్మి పథకం, వృద్ధులకు రూ.4వేల పింఛన్, విద్యార్థులకు విద్యా భరోసా ఏమైందని ప్రశ్నించారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలంగా మారే అవకాశాలు ఉన్నప్పటికీ, కేవలం కేసీఆర్ పై ఉన్న అక్కసుతో గోదావరి నదిని ఎండబెట్టడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చాతకాకపోతే కాళేశ్వరం ప్రాజెక్టును కేసిఆర్ కు అప్పగించాలని హరీష్ రెడ్డి సూచించారు. రామగుండం నియోజకవర్గంలో ఇందిరమ్మ గృహాలు ఎన్ని నిర్మించారో చెప్పాలని, సింగరేణి సిఎస్ఆర్ నిధులు కాకుండా ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు తీసుకువచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బూడిద, ఇసుక, మట్టి దందాల ద్వారా స్థానిక నాయకులు వారి ఖజానా నింపుకుంటున్నారని, ఇప్పటివరకు ప్రజలకు వారు చేసిన మంచి ఏంటో చెప్పాలని సవాలు విసిరారు. పోలీసులు అనవసరంగా కేసులు పెడుతూ బెదిరింపులకు గురి చేయడం సరికాదని రాజ్యాంగబద్ధంగా వారు నడుచుకోవాలని హితవు పలికారు. పట్టణ నడిబొడ్డున 20 ఎకరాల్లో సోలార్ ప్లాంట్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, బుద్ధున్నోడు ఎవడైనా ప్రజలు నివసించే ప్రాంతంలో సోలార్ ప్లాంట్ పెడతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోలార్ ప్లాంట్ పెట్టడం ద్వారా రేడియేషన్ విపరీతంగా పెరిగిపోయి ప్రజలు జీవించే పరిస్థితులను కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వ్యాపారస్తులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం చట్ట విరుద్ధమని, కోర్టు పరిధిలో ఉన్న కట్టడాలను సైతం కూల్చివేతలకు పాల్పడడం చూస్తుంటే రామగుండం నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం బతికి ఉందా అనే అనుమానాలు వస్తున్నాయని అన్నారు. మూతపడ్డ రామగుండం బి-స్టేషన్ స్థానంలో కొత్త పవర్ ప్లాంట్ ఏమైందని హరీష్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలకు సేవ చేయాల్సిన వారు ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని, చేతనైతే కాంగ్రెస్ పార్టీ వారు ప్రజలకు మంచి చేయాలని హితవు పలికారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో మాజీ మున్సిపల్ కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యురాలు తస్నిమ్ బాను, జాహిద్ పాష, బీఆర్ఎస్ పార్టీ తాజా మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు పోలాడి శ్రీనివాస రావు, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, నడిపెల్లి సాయి, అల్లి గణేష్, ఉదయ్, కొండా సురేష్, పోయిల రవి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాల్గవ మహాసభ

**సూర్య, వేములవాడ**



తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాల్గవ మహాసభ సిఐటియు అనుబంధం వేములవాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాల్గవ మహాసభ స్థానిక మహదేవ ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగింది. ఈ యొక్క మహాసభ గత రెండు సంవత్సరాల సమీక్ష రాబోయే రెండు సంవత్సరాలు భవిష్యత్తు ప్రణాళికలు వేసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగామ రాజమల్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం అశోక్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డిలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యతతో ఉండి హక్కును సాధించుకోవాలని, యూనియన్ రాష్ట్ర పిలుపులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వేములవాడ పట్టణ నూతన కమిటీ ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా గుర్రం అశోక్, అధ్యక్షులుగా సరిపల్లి నరేష్, ఉపాధ్యక్షులుగా గుడిసె మల్లేశం, వావిలాల రాధ, చింతలపాలెం లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా దుబ్బల చ్చయ్య, సహాయ కార్యదర్శిగా సావనపల్లి శీను, వావిలాల లక్ష్మి, పుప్పాల మమత, తోట శంకరరావు, కుమ్మరి రాము, చింతల్టానం శీను, మరో 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## బీ జే పీ, బీ ఆర్ ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**సూర్య ఎలిగేడు**

పెద్దపల్లి జిల్లాలో బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, సీతక్క పర్యటన సందర్భంగా ఎలిగేడు మండలంలోని బిజెపి, బీ ఆర్ ఎస్ నాయకులను ఎలిగేడు పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మంత్రుల పర్యటన ఉందని ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి మండల అధ్యక్షుడు గాదె రంజిత్ రెడ్డి, బీ ఆర్ ఎస్ మాజీ మండల అధ్యక్షుడు తానిపర్తి మోహన్రావు నాయకులు కొండయ్య రాజా ఉన్నారు.

## శ్రీ గాధలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు**

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం శ్రీగాద గ్రామంలో బుధవారం 5గురు లబ్ధిదారులకు రూ.1లక్ష 72,వేల 500లను సీఎం సహాయ నిధి చెక్కులను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పర్శ హన్మాండ్లు పంపిణీ చేశారు, అనంతరం పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం,రేషన్ కార్డుల,సన్నబియ్యం పథకాలు విజయవంతం అయ్యాయని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందన్నారు,చెక్కులు మంజూరుకి కృషిచేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలకు ప్రత్యేకత ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బందెల రాజు, కల్వకుంట్ల లక్ష్మణరావు, గౌరినేని భగవంతురావు, గోపాలరావు, నాయకులు శ్రీనివాస్ గౌడ్, నర్సింలు, పర్స శ్రీనివాస్,స్వామి కాషా గౌడ్,సిద్దా గౌడ్, నారా గౌడ్,వెంకట్ గౌడ్,అంజా గౌడ్,మల్లేశం, కత్తుల పెద్దబాబు, ప్రభాకర్, కిషన్, జలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్టు విడుదల

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ ,ఓదెల చివరి ఆయకట్టు రైతులకు కాళేశ్వరం కన్నెపల్లి పంప్ హౌస్ స్టార్ట్ చేసి వెంటనే నీటిని విడుదల చేయాలని నేటి మంత్రుల పర్యటన అడ్డుకుంటామని పిలిపునిచ్చిన నేపథ్యంలో ముందస్తు చర్యలో భాగంగా బి ఆర్ ఎస్ నాయకులను కాల్వ శ్రీరాంపూర్ పోలీసులు బుధవారం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి విడుదల చేశారు.అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే నీటిని విడుదల చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు బండ రవీందర్ రెడ్డి, ఆడెపు రాజు, పుప్పాల నాగార్జున రావు, గోనే శ్యామ్, తీగల నాగరాజు,నిదానపురం దేవయ్య,ఎండి ఇబ్రాహిం, సుదాటి కరుణాకర్, గొడుగు మల్లేష్, వోడ్నాల శ్రీనివాస్, నూనేటి కుమార్, కుంట శ్రీకాంత్,తాత సాయికిరణ్ ,ధర్మల రవి,తాండ్ర అనిల్,చినుముల రాజేష్, సంతోష్, కుమార్ తదితరులు ఉన్నారు.



## కలెక్టర్ సుడిగాలి పర్యటన

**- ఇందిరమ్మ ఇళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి**
**- మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు**
**- కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య మల్లాపూర్**



మండలంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని చిట్టాపూర్, సిరిపూర్, సాతరం గ్రామాల్లో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నిర్దేశిత గడువులో వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులను సూచించారు. నేషనల్ హెల్త్ మిషన్ ఎన్ హెచ్ ఎం, ఈజిఎస్ నిధులతో చేపట్టిన ఆయూష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రం, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సకాలంలో పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సాతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం పాటించాలని నాణ్యత లోపిస్తే చర్యలు తప్పని హెచ్చరించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక్కడ ఆర్డివో శ్రీనివాస్, హౌసింగ్ పిడి ప్రసాద్, తహశీల్దార్ రమేష్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు వున్నారు.

## జీరో ఖాతాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో ఇండియన్ బ్యాంక్ పైడిమడుగు బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకం కింద నూతన జీరో ఖాతాలను ఓపెన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజ మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలు జీరో ఖాతాను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.ఇ యొక్క అవకాశాన్ని గ్రామస్థులు వినియోగించుకోవాలి అని తెలిపారు ఈ కార్యక్రమం లో ఇండియన్ బ్యాంక్ మేనేజర్ సాయి చరణ్,బ్యాంక్ మిత్ర విజయ్ కుమార్,మాజీ ఉప సర్పంచ్ సంకె రాకేష్, మాజీ సర్పంచ్ చిత్నేని రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో డెస్క్ బెంచీలు ఏర్పాటు

**- విద్యార్థుల సంఖ్యకనుగుణంగా తరలింపు**
**- ఆకస్మిక తనిఖీ.. కొద్దిగంటలోనే సమస్య పరిష్కారం**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని మారుపాకలోని ప్రభుత్వ విద్యాలయంలో డెస్క్ బెంచీలు ఏర్పాటు చేశారు. వేముల వాడ అర్బన్ మండలం పరిధిలోని మారుపాక లోని ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డెస్క్ బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యకనుగుణంగా డెస్క్ బెంచీలు వెంటనే సర్దుబాటు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. దీంతో వారు విద్యార్థులకు సరిపడా డెస్క్ బెంచీలు తరలించి, విద్యాలయంలో ఏర్పాటు చేశారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసిన కొద్ది గంటలోనే సమస్య పరిష్కారం అవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో "ఇంగ్లీష్ క్లబ్"

## - చల్లూరు జడ్పీహెచ్ఎస్ ఆదర్శనీయం

## - " బుధవారం బోధన"లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, వీణవంక**

విభిన్న రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదర్శనీయమని, ఆంగ్లంలో పట్టు సాధించేందుకు ఇక్కడ ప్రారంభించిన "ఇంగ్లీష్ క్లబ్"ను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. వీణవంక మండలం చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "బుధవారం బోధన" కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్,పెయింటింగ్స్ ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. అనంతరం "బుధవారం బోధన" కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులను అన్ని రంగాల్లోనూ తీర్చిదిద్దేందుకు చల్లూరు పాఠశాల ఉపాధ్యాయ బృందం తీసుకున్న చర్యలు అభినందనీయం అని, ఇక్కడి విద్యార్థి ప్రపంచ వేదిక టెడ్ హెడ్ కార్యక్రమానికి ఎంపికవడం పట్ల అభినందించారు. వినూత్న రీతిలో జడ్పీహెచ్ఎస్ చల్లూరు పేరుతో వార్త ఛానల్ ప్రారంభించడాన్ని అభినందించారు. ఇలాంటి వినూత్న ఆలోచనలను ప్రతి పాఠశాలకు చేరవేయాలని, అన్ని పాఠశాలల్లోనూ



ఇలాంటి విధానాలు అమలు చేయాలని అన్నారు. బుధవారం బోధన కార్యక్రమం అన్ని పాఠశాలల్లోనూ అమలు చేస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాఠాలను ఉపాధ్యాయుల సమక్షంలో మరింతగా నేర్చుకోవచ్చని తెలిపారు. చల్లూరు పాఠశాలలో ఇంగ్లీష్ క్లబ్ ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థిని ఆంగ్ల విద్యలో పట్టు సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, జిల్లా వ్యాప్తంగా ఇంగ్లీష్ క్లబ్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. చల్లూరు విద్యార్థులు రూపొందించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పెయింటింగ్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, ఈ ఎగ్జిబిషన్ను తల్లిదండ్రులకు కూడా చూపించాలని అన్నారు. విద్యాశాఖ వివిధ కార్యక్రమాలపై విద్యావాహిని యూట్యూబ్ ఛానల్‌ని ఏర్పాటు చేశామని, ఈ ఛానల్‌లో ప్రభుత్వ పాఠశాల కార్యక్రమాలు వీక్షించవచ్చని తెలిపారు. విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపిస్తూ వాటిపై రివ్యూ రాయించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభారాణి, తహశీల్దార్ రజిత, ఎంపిడివో శ్రీధర్, క్వాలిటీ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంపత్, కుమార్ చారి పాల్గొన్నారు.

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలన...**

వీణవంక మండలం చల్లూరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. లబ్ధిదారు ఐలవేణి స్వరూప కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, నిర్మాణం దశను బట్టి వెంట వెంటనే ప్రభుత్వం నుండి సొమ్ము చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజిత, ఎంపిడివో శ్రీధర్‌లు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

## - ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## - జమ్మికుంట సామాజిక ఆస్పత్రి సందర్శన

**సూర్య, జమ్మికుంట**

జమ్మికుంట సామాజిక ఆసుపత్రి పరిధిలో మహిళలందరికీ ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షలు వేగవంతం చేయాలని, ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. వార్డులు, ఓపి విభాగం, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, లేబర్ రూమ్ సందర్శించారు. వార్డులు పరిశీలించి రోగులతో మాట్లాడారు. ఆస్పత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు



కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ప్రతి నెలా ఓపి, ఐపి, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య మహిళ, డెలివరీల నెలవారి నివేదికలను సిద్ధం చేసి పంపాలని అన్నారు. రోగుల పట్ల మానవీయకోణంలో వ్యవహరించి వారికి సేవలు అందించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా బీపీ, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేటులో కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచితంగా మందులు తీసుకునేలా చూడాలని సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 13 సంవత్సరాలు నిండిన మహిళలు, బాలికలందరికీ అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి మందులను అందించాలని అన్నారు.ఆస్పత్రికి వచ్చే రోగులకు వివిధ రకాల ఆరోగ్య సేవలు సులభంగా అర్థమయ్యే విధంగా బోర్డులు డిస్ప్లే చేయాలన్నారు. టీబి వ్యాధి నివారణకు వీలైనన్ని ఎక్కువ పరీక్షలు చేయాలన్నారు. ఊయలను అందరికీ కనిపించేలా ఆవరణలో ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళలకు క్యాల్షియం, ఐరన్, మల్టీ విటమిన్, విటమిన్ సి మాత్రలు పంపిణీ చేయాలన్నారు. హాస్పిటల్లో కావలసిన అత్యవసర సదుపాయాలను వెంటనే సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రైవేట్ అంబులెన్సులు ఆస్పత్రికి దూరంగా నిలపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా పాల్గొన్నారు.

## ఐఐటి, ఎయిమ్స్‌లో సీట్లు సాధించిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు ఘన సన్మానం

**సూర్య, కరీంనగర్**

కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ 2022-23 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు భారతదేశంలోని ప్రముఖ విద్యాసంస్థలైన ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ఐటి, ఎయిమ్స్ లలో సీట్లు సాధించిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రణాళికాబద్ధమైన బోధన, నిపుణులైన ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ద్వారా విద్యార్థులు ప్రతిష్టాత్మక స్థాయిలో విజయం సాధించగలుగుతారు. ప్రారంభ దశ నుంచే ఇచ్చిన ఫౌండేషన్ ఫలితంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయి" అని పేర్కొన్నారు. 35 మంది విద్యార్థులు ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ఐటీల్లో... ఒకరు ఎయిమ్స్ హైదరాబాద్, నలుగురు ఇతర మెడికల్ కళాశాలల్లో సీట్లు సాధించారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు హృద్యంగా ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రులు, విద్యార్థులు



అధినేత డా. నరేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.

**- ఐఐటి విజయవంతులు:**

ఎన్. అనిరుద్ సాయి, జె.వామిక (ఐఐటి హైదరాబాద్), వి.సంజితారెడ్డి, కే. వీరేంద్ర ప్రసాద్, డి.త్రిదం సాయి (ఐఐటి ఖరగ్పూర్), యు.హాసిని (ఐఐటి ధన్బాద్), జి. ప్రభంజన్ రెడ్డి (ఐఐటి ఇండోర్).

**- మెడికల్ విభాగం:**

వి. శశాంక్ రెడ్డి-ఎయిమ్స్ హైదరాబాద్. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి

**సూర్య, కరీంనగర్**



కొత్తపల్లి మండలం బద్దిపల్లి మున్నూరు కాపు సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి 10 లక్షల ఆర్థిక సహకారం అందించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ బద్దిపల్లి గ్రామ మున్నూరు కాపు సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి అవసరమైన 10 లక్షల రూపాయలు తన పార్లమెంట్ సభ్యుడి నిధుల నుండి ఆర్థిక సహాయం అందజేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. బుధవారం కేంద్ర మంత్రి కలిసిన బద్దిపల్లి మున్నూరు కాపు సంఘ నాయకులు వారి గ్రామ సమస్యల గురించి చర్చించారు.ఈ సందర్భంగా సంఘ భవన నిర్మాణానికి నిధులను ప్రకటించిన మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసి వారిని ఘనంగా సన్మానించారు. ఇట్టి సమావేశంలో డాక్టర్ మంగళారపు సునీల్, రాచమల్ల కరుణాకర్, రాచమల్ల సత్యనారాయణ, పోర్తి మల్లారెడ్డి, పోర్తి అనిల్, రాచమల్ల సంజీవ్, కోల ప్రభాకర్, పేరుక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్విన్ ట్రీ పాఠశాలలో మొక్కల పెంపకం...

**- గోరింటాకు వేడుకలు**

**సూర్య, కరీంనగర్**




వర్షాకాలం, ఆషాఢ మాసం యొక్క ప్రత్యేకతలను పురస్కరించుకుని ప్రీ ప్రైమరీ చిన్నారులచే మొక్కల పెంపకం, గోరింటాకు గురించి కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు ముందుగా మొక్కల యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ వర్షాలకు కారణమైన మొక్కలను పెంచడం ద్వారా వర్షాభావ పరిస్థితి లేకుండా చేయవచ్చు అని పచ్చదనంతో ప్రకృతి అందాలను పెంచవచ్చని ఎంతో చక్కగా వివరించారు. తమ చిన్నారి చేతులతో మొక్కలను నాటారు. ఉపాధ్యాయులు కూడా మొక్కలు నాటి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆషాడ మాసం ఆడపిల్లల చేతులలో అరివిరిసే గోరింటాకు యొక్క ప్రాధాన్యతను వివరించడానికి చిన్నారులకు గోరింటాకును వారి చిన్నారి చేతులకు పెట్టి దాని గొప్పతనాన్ని వివరించారు. గోరింటాకు పెట్టుకోవడం వల్ల కలిగే లాభాలను సైతం వివరించారు.

## ఈనెల 25న రాములోరి హుండీ లెక్కింపు

**సూర్య, ఇల్లందకుంట**

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం హుండీలను ఈనెల 25న ఉదయం 10 గంటలకు దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో భక్తుల సమక్షంలో లెక్కించడం జరుగుతుందని ఆలయ ఈవో కందుల సుధాకర్ ప్రకటన ద్వారా తెలియజేశారు. హుండీ లెక్కింపు నందు ఆసక్తిగల భక్తులు అదే రోజు ఉదయం 10 గంటలలోపు డ్రెస్ కోడ్ (లుంగీ బనియన్)తో హాజరు కాగలరని కోరుచున్నారు.

## రియాన్షితకు అభినందన

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల నృత్య ప్రదర్శనలో అద్భుత ప్రతిభ కనబరిచి శ్రీ నృత్య రవళి 2025 పురస్కారాన్ని పొందిన మాంటిస్సోరి స్కూల్ విద్యార్థిని కె.రియాన్షితను పాఠశాల హెచ్ఎం గీతా షాజు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రియాన్షిత చదువుతో పాటు నృత్యంలో ప్రతిభ కనబరచడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు బట్టి చదువులతో గడపకుండా తమలోని సృజనాత్మకతను బయటికి తీసి అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ షాజూ థామస్, సంధ్య, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## సాంబరాజుకు డిఈ గా పదోన్నతి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మునిసిపల్ కార్యాలయంలో ఏఇగా పనిచేస్తున్న సాంబరాజుకు డిఈగా పదోన్నతి లభించింది. హుజురాబాద్ నుండి పదోన్నతిపై హైదరాబాదు జిహెచ్ఎంసికి ఆయన పదోన్నతిపై వెళ్లారు. కాగా హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఆర్ఐలుగా పనిచేస్తున్న ఎండి రషీద్, శ్రీకాంత్ రెడ్డిలకు మేనేజర్లుగా పదోన్నతి లభించింది.మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే ముగ్గురికి ఒకేసారి పదోన్నతి లభించడంతో పలువురు ఉద్యోగులు వర్షం వ్యక్తం చేశారు.

# 'అన్నదాత'పై కరుణ చూపని వరుణ..

## - వర్షాల కోసం రైతన్నల ఎదురుచూపు. - కాలం దాటి పోతున్నా.. జాడ లేని వానలు..

## - ఖరీఫ్ సాగు ఇక కష్టమేనా..!?

సూర్య, కాల్వ శ్రీరాంపూర్

**అన్నదాతపై వరుణ దేవుడు కరుణ చూపడం లేదు.. వర్షాల కోసం రైతన్నకు ఎదురుచూపులు తప్పడం లేదు. కాలం దాటి పోతున్న పరిస్థితుల్లో ఇక ఖరీఫ్ సాగు కష్టమే.. అనే భావంలో రైతన్న కొట్టుమిట్టాడుతున్నాడు.**



**- వర్షాధార ఖరీఫ్ సాగు.**

ఖరీఫ్ పంట అనగానే వర్షంపై ఆధారపడే కాలం.. రుతుపవనాల రాకను అంచనా వేసి.. వర్షాభావం పై ఆధారపడి పండించే పంటలే ఎక్కువ. ఇలాంటి సమయంలో వరుణుడు ముఖం చాటేయడంతో వర్షాల కోసం అన్నదాతలు కోటి మొక్కులు మొక్కుతున్నారు. ఈ ఏడాది భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెప్పడంతో అప్పులు చేసి సైతం రైతులు విత్తనాలు ఎరువులు తెచ్చుకోవడమే కాక దుక్కులు దున్ని పంటలు సాగు చేస్తూ ఎదురుచూస్తున్నారు.

**- మురిపించి.. మరిపించిన వర్షాలు.**

ఈ ఏడాది సాధారణమైన ఓ మోస్తారు వర్షాలు కురియడంతో అన్నదాతలు పంటలను సాగు చేశారు. అందులో భాగంగా పత్తి, మొక్కజొన్న, పసుపు తదితర పంటలతోపాటు ఇటీవల వరి నాట్లు కూడా వేస్తున్నారు. గతంలో ఇదే నెలలో భారీగా వర్షాలు కురిసి మండల, జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, కుంటలు వాగులు పొంగి పొంగిపొర్లాయి. మళ్లీ జూలై లాగానే వరుణుడు దోబూచులాడుతున్నాడు.

**- నెలలు గడుస్తున్నా మారని వాతావరణం.**

నెలలు గడుస్తున్న సరైన వర్షాలు లేక వేసిన పంటలు ఎదుగుదల లేక, ఎండిపోతు నెర్రెలు పట్టడంతో అన్నదాతలు కంటతడి పెడుతున్నారు. గత రెండేళ్లలో వర్షాభావం పూర్తిస్థాయిలో లేకపోవడంతో అతలాకుతమైన రైతులు ఈ ఏడాది కోటి ఆశలతో సాగుకు సన్నద్ధమయ్యారు. సరైన వర్షాలు కురిసే సమయంలో వరుడు దోబూచులాడుతున్నాడు. తొలకరితో పలకరించిన వరుణదేవుడు ముఖం చాటేయడంతో రైతులు దిగులు చెందుతున్నారు. తొలకరితో మురిపించిన వర్షాలు క్రమంగా తగ్గుముఖం పట్టడంతో ఆశ నిరాశల మధ్య రైతులు దిక్కు తోచని స్థితిలో పడ్డారు.

**- దుక్కులు దున్నేందుకు తప్పని తిప్పలు.**

అయితే గ్రామాల్లో రైతులు పత్తి సాగు కంటే వరి, మొక్కజొన్న పై ఉత్సాహం చూపారు. రైతులు వేలకు వేలు పెట్టుబడులు పెట్టి ఎరువులు విత్తనాలు కొనుగోలు చేశారు. కొందరు రైతులు దుక్కులు దున్నుతూ ఈ వర్షాకాలంలో వేసవికాలంలాగా ఎండలు విపరీతంగా కొట్టడంతో భూమి తడవక దుక్కులు దున్న లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు రైతులు అడపాదడపా బావి నీటితో వరి నాట్లు వేసినప్పటికీ వర్షం లేక బావిలో నీరు లేక కళ్ళముందే పంటలు ఎండిపోతు భూమి నెర్రెలు పట్టడంతో కన్నీరు మున్నీరవుతున్నారు.

**- ఆరంభం నుంచే ఆగమాగం.**

ఈ వర్షాకాలం ప్రారంభం నుంచే రైతులకు పరిస్థితులు అనుకూలంగా లేకుండా పోయాయి. అన్నదాతలు భూములను సాగుచేసి పత్తి విత్తనాలు నాటిన తరుణంలో వరుడు కరుణించక పోవడంతో విత్తనాలు మొలకెత్తక తీవ్రంగా నష్టపోయారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో రైతులు సుమారు 7 వేల ఎకరాల్లో పత్తి విత్తనాలు నాటగా అవి మొలకెత్తక పోవడంతో సుమారు లక్షల రూపాయల్లో నష్టపోయారు. మళ్లీ కురిసిన వర్షానికి ఆశపడిన రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి విత్తనాలు నాటితే అవి మొలకెత్తి వర్షాలు లేక ఎండిపోయే ప్రమాదం ఉంది. మరోమారు అన్నదాతలు నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో వరుణ దేవుని కరుణ కోసం పూజలు నిర్వహించిన, కప్పతల్లి ఆటలు ఆడిన ఏ విధంగా వేడుకున్న వర్షాలు రాకపోవడంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు.

**వరి నారు కూడా దక్కడం లేదు.**

**- అనుముల బుచ్చయ్య రైతు, ఊశన్నపల్లి**



ప్రతి ఏడాది లాగా వర్షాలు కురుస్తాయని ఆశతో బావి నీటితో దుక్కిని తడిపి వరి పంట సాగు చేశా. వర్షాలు లేకపోవడంతో ఇప్పటికే వరి నారు కూడా ఎండిపోతుంది. పంటలకు అధిక మొత్తంలో అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టా. వర్షాలు రాకుంటే రైతుకు ఆత్మహత్య శరణ్యం.

# కేటీఆర్ చేతిలోకి సింగరేణి టిబిజికెఎస్ యూనియన్

సూర్య, సెంటినరీకాలనీ

బిఆర్ఎస్ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతిలోకి సింగరేణి టిబిజికెఎస్ యూనియన్ వెళ్లిందా? గౌరవఅధ్యక్షురాలుగా ఉన్న కవితక్క లేకుండానే యూనియన్ సమావేశం హైదరాబాద్‌లో జరిగింది. బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతల సమావేశంలో పలు తీర్మానాలు చేసుకున్నారు. గతంలో పలు మార్లు సింగరేణి లో పట్టు సాధించిన యూనియన్ 2023 వ సంవత్సరంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పడిపోవడంతో 2024 లో జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఈ యూనియన్ దూరంగా ఉండటంతో కార్యకర్తలు, నాయకులు దిక్కుతోచని దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పార్టీకి అనుబంధంగా అనేక కార్యక్రమాలను చేపట్టాలని, ఈ దిశగా సింగరేణి ప్రాంతంలో ఉన్న పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జీలు, మాజీ మంత్రులతో సమన్వయం చేసుకోవాలని నిర్ణయించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోసం పార్టీ తరఫున ఇన్‌ఛార్జీగా ఇకపై బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపక సభ్యులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యవహరిస్తారు. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరఫున ముందుకు తీసుకుపోవాలని, సింగరేణి సమస్యలపై మరింత పెద్ద ఎత్తున పోరాటం చేయాలని కేటీఆర్ ఆదేశించారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల





సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా ప్రభుత్వంపై ప్రజాక్షేత్రం తో పాటు అనేక ఇతర రూపాల్లో ఒత్తిడి తీసుకురావాలని, పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల కోసం, సింగరేణి సంస్థ కోసం చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా కార్మికుల్లోకి తీసుకు పోవాలని కేటీఆర్ సూచించారు. పది సంవత్సరాల కాలంలో సింగరేణి తో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్న ఏకైక లక్ష్యంతో కేసీఆర్ పనిచేశారని, కేవలం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం మాత్రమే కాకుండా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణలను తీవ్రంగా వ్యతిరేకించింది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అడ్డగోలుగా అమలు చేయడానికి వీలుకాని హామీలు ఇచ్చిన తీరుగానే సింగరేణికి కూడా మోసం చేసిందని, ఈ అంశాలను కార్మికుల దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయం తీసుకున్నారు. సింగరేణి గనుల ప్రైవేటీకరణ కోసం బీజేపీతో కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలపై గళమెత్తాలని, బొగ్గు గని కార్మిక సంఘానికి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు సహకారం అందిస్తుందని, కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలబడుతుందన్నారు. కార్మికుల కోసం పార్టీ లీగల్ సెల్ కూడా పూర్తిస్థాయి అండగా ఉంటుందని, ఏ కార్మికునికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసినా.. చట్టబద్ధంగా ఎదుర్కొనేందుకు పార్టీ లీగల్ సెల్ సహకారం అందిస్తోంది. త్వరలోనే సింగరేణి ప్రాంతంలో బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం ఉంటుంది. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, నాయకులు మదాసు రామ్మూర్తి, కాపు కృష్ణ, సురేందర్ రెడ్డి, నూనె కొమురయ్య, పొర్లపల్లి రవి, వడ్డేపల్లి శంకర్, ఆయిలి శ్రీనివాస్, నాగెలి సాంబయ్య, మేడిపల్లి సంపత్, బండి రమేష్, బడితెల సమ్మయ్య, నాగెల్లి వెంకటేష్, గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్, జాఫర్, మహమ్మద్ లు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## - మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సూర్య, వేములవాడ



మెప్మా ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని మారుపాక వద్ద సర్వే నంబర్ 339 లో ఉన్న ఎకరం ప్రభుత్వ భూమిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలం హద్దులు సిద్ధం చేయాలని, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు పెట్రోల్ బంక్ నిర్మాణ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ పర్యటనలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డీటీసీపీఓ అన్సార్,పంచాయతీ రాజ్ ,ఇరిగేషన్ అధికారులు,డిపిఓ తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న హుండీ ఆదాయం రూ. 1.59 కోట్లు

సూర్య, వేములవాడ

శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ 9 రోజుల హుండీ ఆదాయంబుధవారం లెక్కింపు నిర్వహించారు. రూ.1 కోటి, 59 లక్షల,52 వేల, 90 1రూపాయలు, మిశ్రమ బంగారం 279 గ్రాములు, మిశ్రమ వెండి 14 కిలోల 700 గ్రాములు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి శ్రీమతి రాధా బాయి వెల్లడించారు. ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్, హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు.ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీ శివరామకృష్ణ భజన మండలి వారు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి సాధ్యం

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

## - బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

సూర్య, మల్యాల

కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి సాధ్యమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు బుధవారం మండలంలోని నూక పల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ బిజెపి మాజీ మండలప్రధాన కార్యదర్శి నులుగొండ సురేష్ వార్డ్ మెంబర్ భీన వేణి రమేష్ తో పాటు 30 మంది ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంక్షేమ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి చనిగారపు తిరుపతి మ్యాక లక్ష్మణ్ బివి రమణ తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయ, పట్టణాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి దర్శించు కున్నారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్న దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు స్వాగతం పలికారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న ఆలయాన్ని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామనీ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నవంబర్ లో 1000 కోట్లతో వేములవాడ పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు అంకురార్పణ చేశారని, రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయానికి 150 కొట్లు కేటాయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రాజన్న ఆలయానికి ఏటా వంద కోట్లు ఇస్తానని రాజన్న భక్తులను మోసం చేసిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రాజన్న ఆలయాన్ని



అభివృద్ధి పేరిట రంగురంగుల బ్రోచర్లలో మాత్రమే చూపెట్టారని, మేము అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో చేస్తున్నామన్నారు. మూడవ బ్రిడ్జి లేకున్నా వారి వీడియోలో బ్రిడ్జి ఉన్నట్టు దాని పైనుండి వాహనాలు వెళ్ళినట్లు చూపెట్టి రాజన్న భక్తులను వేములవాడ ప్రజలను మోసం చేశారని, ఇదే రాజన్న తంతేలా మీద నా లాగ్గం ఇక్కడే అయ్యింది నా అత్త గారు కొదురుపాక అని ప్రజలను మభ్యపెట్టారన్నారు. 2014కు ముందు రాజన్న ఆలయం ఎలా ఉందో ఇప్పుడు కూడ అలానే ఉందని, ఒక్క పాత ఇటుక తీసి కొత్త ఇటుక పెట్టింది లేదన్నారు. అధునాతన గోశాల నిర్మాణానికి క్యాబినెట్లో తీర్మానం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి రాజన్న భక్తుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రాజన్న ఆలయ, పట్టణ అభివృద్ధిలో అందరి సూచనలు సలహాలతో ముందుకు పోతున్నమనీ, శృంగేరి పీఠం వారి ఆలోచనకు అనుగుణంగా వారి అనుమతులతో త్వరలోనే భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనులు ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. రాజన్న సన్నిధిలోకి వచ్చే భక్తులకు శీఘ్రమైన దర్శనం కలిగేలా సకల ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేశారు.

# సింగరేణి లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా బి.వెంకన్న

## - రైల్వే నుండి డిప్యూటేషన్ పై

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా బి.వెంకన్న జాదవ్ ను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీగా అన్నీస్ కన్మణి జాయ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్(ఐఆర్ టిఎస్) 2010వ బ్యాచ్ కి చెందిన బి.వెంకన్న రైల్వే లో విధులు నిర్వహిస్తున్నారు. మూడు సంవత్సరాల డిప్యూటేషన్ పై కోల్ మూమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా ఈయనను నియమించారు.

# మధ్యాహ్న భోజనం పరిశీలన

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం ఎర్రగడ్డ తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను బుధ వారం ఎం ఈ ఓ తుమ్మ శ్రీనివాస్ మధ్యాహ్న భోజనం ను పరిశీలించి మానసిక,శారీరకంగా వైకల్యం ఉన్న విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎఫ్ ఏ 1 పరీక్షలకు విద్యార్థులను సిద్ధపరచాలన్నారు . పాఠశాలలో బడి తోటను వివిధ రకాలైన కూరగాయలు ఆకుకూరలు మొక్కలు పెంచాలని సూచించారు. ప్రతి విద్యార్థి పేరు ఆన్లైన్ లో నమోదు 100% నమోదు అయినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనిల్ ఉపాధ్యాయులు ఉన్నారు.



# ఘనంగా బోనాల జాతర

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం హిమ్మత్ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల బోనాల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం మాట్లాడుతూ... ఆషాఢ మాస ప్రారంభం రోజుల్లో గోల్కొండలో ప్రారంభమైన బోనాల పండుగ సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో జరిగే బోనాల ఉత్సవంతో ముగుస్తుందని, ఈ ఆషాఢ మాసంలో ప్రతి గ్రామంలోని పెద్దమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ దేవతలకు గ్రామస్తులు భక్తితో బోనాలను సమర్పిస్తారని అన్నారు. చిన్నపిల్లలు వేసిన వేషధారణను పలువురిని ఆకట్టుకుంటాయని, ముఖ్యంగా పోతురాజుల నృత్యాలతో డప్పు చప్పుళ్లతో వారిని అమ్మవారిని పుర వీధులకుండా ఊరేగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేణు, రజిత, క్రాంతి, అంగన్ వాడి టీచర్లు లావణ్య, స్వరూప, ఆయమ్మలు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ముస్లిం సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టు యూనియన్ నాయకులకు సన్మానం

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

ఇటీవల ఎన్నికల్లో గెలిచిన టియుడబ్ల్యూజే ఐజెయు జిల్లా యూనియన్ కార్యవర్గాన్ని జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ బారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభంగా మీడియా ఉందని, మీడియాలో వచ్చిన కథనాలతో సమాజంలో ఎన్నో సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ నిస్వార్థంగా సేవ చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మీడియా సభ్యులను గుర్తించి తమకు సన్మానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు హరికృష్ణ, హైదర్ అలీ సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, నరేష్, కార్యవర్గ సభ్యులు మనోజ్, సాకేత, జమీర్ అలీ, శమ్ము గౌస్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి కేంద్ర కమిటీ ఇతర నాయకులు ఖాజా లియాఖత్ అలీ మోసిన్ ,మహ్మద్ సాజిద్, పట్వారి, మహ్మద్ ఇర్ఫాన్ ఇబ్రహీం, ఆదిల్ పటేల్, ఖాజా అఖిల్ ఉద్దీన్ జావేద్, డాక్టర్ అయూబ్ ఖాన్, పట్వారి షకీల్, షిరాజ్ అమీన్ అడ్వకేట్, మక్సూర్ అలీ నిహాల్, మహ్మద్ తాహిర్ పాల్గొన్నారు.



# బీజేపీ మండల నూతన కమిటీకి సన్మానం

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల కార్ బాలాజీ ఆధ్వర్యంలో బిజెపి నూతన మండల కమిటీ సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,... పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, బాధ్యతతో పని చేయాలని సూచించారు. త్వరలో మండలంలోని అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగాని సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు చింతల పరుశురాం, ఎద్ల సుధాకర్, ఎల్ల రామ్ రెడ్డి, కార్యదర్శులు పాలకుర్తి శ్రీను, కోశాధికారి వేల్పుల తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ జలంధర్, మోతుకు మోహన్, కాదర్ల వికాస్, పిల్లి వెంకటేష్, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బయోమైనింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

## -కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

**సూర్య, కరీంనగర్**



బయోమైనింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులు, ఏజెన్సీని ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయం లో బుధవారం రోజు ఇంజనీరింగ్ అధికారులు, బయోమైనింగ్ ఏజెన్సీ కాంట్రక్టర్ తో సమీక్షా సమావేశం జరిగింద. ఈఈ సమావేశంలో ప్రతి రోజు జరుగుతున్న డంపింగ్ యార్డు బయోమైనింగ్ ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకొని పలు సలహాలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. డంపింగ్ యార్డు లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి.... ఇంటి గ్రేట్ చెయ్యాలని ఐసీసీసీ వారిని ఆదేశించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... నగరంలోని డంపింగ్ యార్డు ప్రక్షాలనలో వేగం పెంచాలన్నారు. డంపింగ్ యార్డు లో బయోమైనింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కొత్తగా బయోమైనింగ్ కోసం వచ్చిన నిధులకు సంబంధించిన టెండర్ ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ వేణు మాధవ్, ఈఈ సంజీవ్ కుమార్, డీఈ ఓం ప్రకాష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామి, ఏజెన్సీ కాంట్రక్టర్ పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, కొడిమ్యాల్**



కొడిమ్యాల్ నుండి నాచుపల్లి వెళ్లే దారిలో నూతనంగ నిర్మించిన బ్రిడ్జిని బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజల ఏండ్ల కళ నెరవేరింది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంతో పల్లెల అభివృద్ధి సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బోనాలతో నిరసన తెలిపిన హిమ్మత్ నగర్ గ్రామ ప్రజలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కొండపాక మానేరు ఇసుక రీచ్లో ఉపాధి కల్పించాలని కోరుతూ హిమ్మత్ నగర్ గ్రామస్తులు 7 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. కొండపాక మానేరు నుంచి రెండు రీచ్ ల ద్వారా ఇసుక తరలిస్తున్నారు. కాగా లారీలకు పరదాలు కట్టే పనులు కొండపాక గ్రామస్తులు చేస్తున్నారు. కొండపాక రెవెన్యూ పరిధిలో హిమ్మత్ నగర్ గ్రామం ఉంటుందని, మాకు సైతం పరదాలు కట్టి ఉపాధి పొందే పనులలో అవకాశం కల్పించాలని గత కొద్ది రోజులుగా ధర్నాలు, ఆందో ళన కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఎవరు స్పందించడం లేదని, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కాగా బుధవారం గ్రామ ప్రజలు బోనాలతో నిరసన వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించాలని, లేనిచో అమరణ నిరాహార దీక్ష చేయడానికి సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్నకొండ హై స్కూల్లో ఘనంగా బోనాల పండుగ

**సూర్య, చొప్పదండి**

తెలంగాణ సంస్కృతిలో భాగమైన బోనాల ఉత్సవాన్ని బుధవారం ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినిలు బోనాలు ఎత్తగా విద్యార్థులు పోతరాజులు విన్యాసాలు విద్యార్థులను గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. పాఠశాల నుంచి ఎల్లమ్మ గుడి వద్దకు బోనాలు తీసుకొని బోనం సమర్పించి పాఠశాలకు తిరిగి వచ్చి ఆ బోనాన్ని స్వీకరించారు. ఆషాఢ మాసం పురస్కరించుకొని విద్యార్థినిలు గోరింటాకు ఉత్సవం జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం శ్రీనివాస్ దీక్షిత్, ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్,రాజమౌళి,హరిత, ఉమారాణి పాల్గొన్నారు.



# ఆరోగ్య ఉప కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**సూర్య, జమ్మికుంట రూరల్**




జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ పిఓఎంసిహెచ్ డాక్టర్ సన జవేరియాతో కలిసి సందర్శించారు. అలాగే జమ్మికుంట పట్టణంలో గల ఆరోగ్య ఉపకేంద్రం – 1, ఆరోగ్య ఉప కేంద్రం – 2, కొత్తపల్లి ఆరోగ్య ఉప కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేసి సిబ్బంది హాజరు రిజిస్టర్, రికార్డులను తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఆరోగ్యశాఖ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఎన్సిడి క్లినిక్స్ ను పకడ్బందీగా నిర్వహించాలని, అందులో ఎన్సిడి పరీక్షలు, హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలని, లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలని, టిబి వ్యాధి నిర్ధారణ కొరకు ఏసిఎఫ్ క్యాంపులు పెట్టి స్పూటం షాంపుల్స్ సేకరించాలని, అవసరం అనుకున్న వారికి ఎక్స్ రే తీయించాలని, ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం, శు క్రవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని, మహిళలందరూ పాల్గొనేలా చూడాలని, జిల్లా కలెక్టర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన శు క్రవారం సభలో మహిళలందరూ పాల్గొనేలా ప్రోత్సహించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల మీద తీసుకోవాల్సిన జాగ్రత్తలు మీద, డ్రైడే మీద ప్రజలకు అవగాహన కల్పించాలని, సిబ్బంది సమయ పాలన పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగు తుందని, అభ కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని, ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకునేలా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఓఎంసిహెచ్ డాక్టర్ సనా జవేరియా, డిపిఓ స్వామి, డాక్టర్ చందన, డాక్టర్ మహెూన్నత పటేల్, డాక్టర్ ఫర్హాన్‌ఉద్దీన్, డాక్టర్ సంధ్య, హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందజేసిన సుందరం ఫౌండేషన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్‌పూర్ మండలంలోని స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలో గల కేశవనగర్ లోని పేద కుటుంబానికి చెందిన జంగపల్లి నర్సమ్మ, కిష్టంపల్లెకి చెందిన కొసన రాజయ్య, మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన దబ్బెట రాజయ్య, పలువురు అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి వారికి 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను సుందరం ఫౌండేషన్ ఫౌండర్ మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి సహకారంతో అందజేయడం జరిగింది. అలాగే పిల్లిపల్లెకు చెందిన పిల్లి మల్లయ్య కుమారుడు పిల్లి అజయ్ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, జంగపల్లి లక్ష్మణ్, కుక్క వరప్రసాద్, నల్లెల్లి సత్యనారాయణ తో పాటు అనవేన వేణు, కుంభం రవి, కుంభం లింగయ్య, దాసరి మొగిలి, దొంతుల రాజయ్య, దబ్బెట వెంకటేష్, దబ్బెట మల్లేష్, దబ్బెట కిష్టయ్య, దబ్బెట ప్రకాష్, కొండం రాజు, కొసన మల్లయ్య, శంకర్, రమేష్, అనిల్, కురిమిళ్ల ప్రశాంత్, చొప్పరి సంతోష్, అరవింద్‌పాల్గొన్నారు

## సంవత్సరం అవుతున్న అమలు కానీ ప్రభుత్వ జివో - 567

**సూర్య, వీణవంక**



పంట రుణ మాఫీ 2024 పథకం జివో–567 పూర్తి స్థాయిలో అమలు కాకపోవడంతో రైతులు ఎదురు చూపులు చూస్తున్నారని బొంతుపల్లి తాజా, మాజీ ఉప సర్పంచ్ బావు సంపత్, మాజీ ఉప సర్పంచులు చదువు జితేందర్ రెడ్డి, నరహరి మల్లారెడ్డి లు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇస్తూ పార్టీ మ్యానిఫెస్టోలో సైతం చేర్చారని, అధికారంలోకి వచ్చాక మాట మార్చి ప్రతి రైతుకు కాకుండా, ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ అన్నారు. అయిన అందరికి మాఫీ కాలేదని, రెండు లక్షల లోపు పంట రుణం ఉన్న రైతులకు సైతం చాలా మందికి కాలేదని వారు అన్నారు. కుటుంబానికి ఎంత రుణం ఉన్నా ఎలాంటి షరతులు లేకుండా వెంటనే ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణ మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ప్రభుత్వం ఇచ్చిన జివో ప్రభుత్వమే అమలు చేయడం లేదని లోకాయుక్తలో గాని హైకోర్టులో గాని రైతులతో కలిసి రిట్ వేస్తామని అన్నారు.

## మాజీ సర్పంచ్ భర్త ని పరామర్శించిన చొప్పదండి ఎమ్మెల్యే

**సూర్య, గంగాధర**



గంగాధర మండలం లక్ష్మిదేవి పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాళ్ళ విజయలక్ష్మి భర్త రవి అప్పుల బాధతో ఆత్మహత్య యత్నం చేసుకోగ బుధవారం చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం పరామర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత బీఆరెస్ ప్రభుత్వ హయం లో గ్రామభివృద్ధి కోసం అప్పులు తెచ్చి పనులు చేయించారని, వారికి సకాలం లో బిల్లులు చెల్లించక పోవడం వల్ల అప్పులు తెచ్చి పనులు చేసిన సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ నేపథ్యం లో చేసిన పనులకు ఆనాటి బిఆరెస్ ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా మోసం చేసిందని అన్నారు. ఇబ్బందులు భరించలేక తీవ్ర మనస్థాపం చెంది ఆత్మ హత్య యత్నానికి పాల్పడడం బాధాకరం అన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించి చికిత్సకు అయ్యే మొత్తం ఖర్చు స్వయంగా బరిస్తానని వారి కుటుంబ సభ్యులకు చెప్పి ధైర్యం నింపారు. వారికి ఏ సమస్య వచ్చిన తనను కుటుంబ సభ్యుడిగా బావించి చెప్పాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.సర్పంచులకు చెల్లించే బిల్లుల విషయం లో ఆనాటి బిఆరెస్ పార్టీ అనుసరించిన నీచమైన విధానాల వల్లే ఈరోజు సర్పంచులు అప్పుల ఊబిలో చిక్కుకు పోయారరని అన్నారు. బిల్లులు చెల్లిస్తాం పనులు చేయండి అని ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం సర్పంచులను ఆర్థికంగా వాడుకుని వారికి బిల్లులు ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ బిఆరెస్ పార్టీ అని తీవ్రంగా విమర్శలు చేశారు.

## కాట్రపల్లిలో గ్రామ దేవతలకు జలాభిషేకం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో బుధవారం వర్షాలు కురవాలని గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు జలాభిషేకం జరిపారు. వర్షాలు సక్రమంగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వర్షాలు కురవాలని ఆ దేవతలకు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాసగోని కిరణ్, రావుల వెంకట్, మార్కెట్ డైరెక్టర్ పెరుమాళ్ళ బిక్షపతి, బాణాల కుమార్, బొల్ల చద్రమౌళి, రావుల సురేందర్, ముప్పు సహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి తోడ్పడతాం

### - బీజేపీ జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జర్నలిస్టుల సంక్షేమం కోసం భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని బీజేపీ జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన టియుడబ్ల్యూజే ఐజెయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి తో పాటు యూనియన్ కార్యవర్గాన్ని జగిత్యాలలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ పార్టీల కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళేది జర్నలిస్టులే అని అన్నారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆముదరాజు, సిరికొండ రాజన్న, ఉపాధ్యక్షులు ఇట్యాల రాము, గదాసు రాజేందర్, పవన్ సింగ్, కార్యదర్శి గడ్డల లక్ష్మీ, కోశాధికారి మద్రిపల్లి సాగర్, కార్యవర్గ సభ్యులు తిరుపుర రామచంద్రం, కడార్ల లావణ్య తదితరులు పాల్గొన్నారు

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా బల్బులు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని పలు గ్రామాల్లో లైన్స్ క్లబ్ ద్వారా వీధి దీపాలు అందించి గ్రామాల్లో వెలుగు నింపుతున్నామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలంలోని పెంచికల్పేట్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవళిక కారోబార్ శంకర్ లకు 50 విద్యుత్ దీపాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్ క్లబ్ ద్వారా ఇప్పటికే జూలపల్లి లో 100, కమాన్ పూర్ గ్రామపంచాయతీకి 100, పెంచికల్ పేట 50 విద్యుత్ దీపాలు అందజేయడం జరిగిందని అన్నారు. క్లబ్ ద్వారా మరిన్ని సేవలు చేసేందుకు ముందు వస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, ఉపాధ్యక్షులు లయన్ బోనాల వెంకటస్వామి, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చగిరి రాము, జబ్బర్ ఖాన్, లయన్ అనవేని లక్ష్మీరాజ్యం, లయన్ మాటేటి కుమార్, ఎంపిడివో లలిత, ఏపీవో మారుతి, తదితరులు పాల్గొన్నారు.



## గురుకులంలో మధ్యాహ్న భోజనం పరిశీలన

**సూర్య మల్లాపూర్**




మండలంలోని గిరిజన సంక్షేమ బాలికల ప్రాథమిక పాఠశాలను డిటిడివో రాజు కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను, వంటశాల, పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగారు. సకాలంలో అల్పాహారం అందించాలని మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తిన్నారు. ఇక్కడ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. లక్ష్మీ ప్రియాంక ఉన్నారు.

## జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా రాజయ్య

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా ఎస్ రాజయ్య మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఆయన సికింద్రాబాద్ ఎస్ పి రోడ్‌లోని RLD ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత లెక్చరర్‌గా సేవలందించారు. ప్రమోషన్ ద్వారా కోనరావుపేటకు బదిలీ అయ్యారు. ఆయనకు ఇంచార్జి ప్రిన్సిపాల్ R. కేదారేశ్వర్, అధ్యాప కులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు స్వాగతం పలికి పూల బొకే అందించి శాలువా తో సన్మానించారు.

## సీసీ కెమెరాల దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

**సూర్య, ఇల్లందకుంట**




ఇల్లందకుంట జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని 3 ఫ్యూజులు, 3 సీసీ కెమెరాల దొంగతనం కేసును ఇల్లందకుంట పోలీసులు 48 గంటలలో చేదించారు. ఈ కేసు లో ఎస్ఐ క్రాంతికుమార్, ఏఎస్ఐ సదయ్య, పిసిలు రాజబాబు, అశోక్ లు తక్కువ సమయంలోనే చేదించినందుకు జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ అభినందించారు. ఈ దొంగతనాన్ని జెడ్పిహెచ్ఎస్ ఇల్లందకుంటకి చెందిన 10 వ తరగతి చదువుతున్న ముగ్గురు జువైనల్స్ ఈనెల 11న రాత్రి 3 కరెంటు ఫ్యూజులను, 3 సెక్యూరిటీ సీసీ కెమెరాలను దొంగలించారని, వారినుండి 3 ఫ్యూజులను, 3 సీసీ కెమెరాలను రికవరీ చేసి ఈ ముగ్గురు జువైనల్స్ ని బుధవారం కరీంనగర్ జువైనల్స్ కోర్ట్ ముందు హాజరు పరిచామన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారంలో తాత్పర్యం చేస్తే కఠిన చర్యలు

## - విధులకు గైర్హాజరు అయ్యే వారి కుటుంబాలతో కౌన్సిలింగ్

## - సిఅండ్ఎండి బలరాం, డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు

**సూర్య, సెంటినరీ కాలనీ 06 :**
కార్మికుల సమస్యల పరిష్కారంలో తాత్పర్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు అన్నారు. సింగరేణి భవన్, సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి బుధవారం నాడు సింగరేణి అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు, సంస్థ కార్మికులకు సంబంధించిన అంశాలపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు లు పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కార్మికులకు సంబంధించిన సమస్యలను జాప్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని, త్వరితగతిన పూర్తి చేయాలని , విధులకు గైర్హాజరు అయ్యే కార్మికులు సక్రమంగా విధులకు హాజరయ్యేలా కౌన్సిలింగ్




నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు మాట్లాడుతూ 11 ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో ఏరియాల వారీగా విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు తీసుకునే క్రమశిక్షణ చర్యల పై, కారుణ్య నియామకాల ద్వారా నియామకమైన మహిళా ఉద్యోగులకు నిర్దిష్టమైన పనులను కేటాయించే విషయం పై, పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్ క్లెయిమ్, గ్రాట్యుటీ, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, కారుణ్య నియామకాలు మరియు ఏరియాల వారీగా గల క్వార్టర్స్ వివరాల వంటి అంశాలపై సమీక్షించారు. అలాగే కార్మికుల సంక్షేమానికి సంబంధించిన ఎటువంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మిక సంక్షేమం విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సింగరేణి భవన్ నుండి సిఅండ్ఎండి నేనావత్ బలరామ్ నాయక్, సింగరేణి ప్రధానకార్యాలయం నుండి డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు తో పాటు జిఎం (సిడిఎన్) %డ% ఈడి (కోల్ మూవ్మెంట్) ఎస్ డి ఎం. సుభాని, జిఎం(పర్సనల్ ఇర్ %డ% పిఎం) కవితా నాయుడు, జిఎం( పర్సనల్) ఆర్సి బెనెడిక్ట్ నికోలస్, జిఎం (పర్సనల్ వెల్ఫేర్ %డ% సిఎస్ఆర్) జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్, ఈఈ) సెల్ ఎజిఎం మురళీధరరావు, ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) లు కే.అజయ్ కుమార్, కేసా నారాయణ రావు, 11 ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లి తండ్రులను ఇంట్లోంచి గెంటేసిన కొడుకు

## - ఆర్డీవోకు ఫిర్యాదు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కొడుకు,కోడలు తనను పోషించక పోగా ఇంట్లోంచి కొట్టి గెంటి వేశారని మల్యాల మండల కేంద్రానికి చెందిన వృద్ధ తల్లిదండ్రులు కాలికంటి పెద్ద సాయిలు ,బుచ్చమ్మలు సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించారు..ఆయన సాయంతో ఆర్డీవో మధుసూదన్ కు బుధవారం ఫిర్యాదు చేశారు.. కొడుకు శ్రీనివాస్ తనకు తిండి పెట్టక కొట్టి ఇంట్లోంచి వెళ్ల గొట్టాడని, పోషణ,వైద్యఖర్చులు ఇవ్వడం లేదని కొడుకు శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ వయో వృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి పిల్లలదేనని,లేని తీరుకు జైలు శిక్ష,జరిమానాలు తప్పవని హెచ్చరించారు.ఫిర్యాదు మేరకు ఆ కొడుకుపై వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి),సెక్షన్ 4(1),సెక్షన్ 24 ప్రకారం కేసు నమోదుకు ఆదేశించారు.ఆ వృద్ధ తల్లిదండ్రుల వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి ,ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు, దిండిగాల విఠల్ , దేవేందర్ రావు,తదితరులున్నారు.

# బిజెపి నాయకులవి తప్పుడు ఆరోపణలు

**సూర్య, హుజురాబాద్**

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై బిజెపి నాయకులు చేస్తున్న ఆరోపణలు తప్పుడు ఆరోపణలని జిల్లా కాంగ్రెస్ కమిటి మాజీ ప్రధాన కార్యదర్శి సందమల్ల బాబు అన్నారు. బుధవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నడు గుర్తుకురానటువంటి సమస్యలు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా అని అన్నారు. హుజురాబాద్ అంబేద్కర్ భవన నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అడ్డు పడలేదని అన్నారు. గతంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగిన పొన్నం ప్రభాకర్ తన నిధుల నుండి ఎన్నో అంబేద్కర్ భవనాలు నిర్మించారని అన్నారు. బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే అంబేద్కర్ భవన నిర్మాణానికి రెండు సార్లు కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నటువంటి బండి సంజయ్ తో నిధులు మంజూరు చేయించాలని అన్నారు. దళిత బంధు విషయంలో కూడా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దళిత బంధును ఎన్నికల సందర్భంగా ఎన్నికలలో లబ్ధి పొందడం కొరకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధును నిలిపివేయడం జరిగిందని, కాంగ్రెస్ గెలిచిన తర్వాతనే తిరిగి ఆ నిధులను విడుదల చేయించామని అన్నారు. బిజెపి నాయకులు ఆరోపణలు చేయడానికి ఆరోపణలు చేస్తున్నారని, అది సరికాదని అన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ దుబాసి బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని రవీందర్ గౌడ్, ముక్క రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలుకు ఆత్మీయ సన్మానం

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేసిన కొలుగూరి శ్వేతకుమారి ఇటీవల బదిలీపై వెల్లగా, బుధవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ గంగారాం ఉపాధ్యాయురాలి సేవలను కొనియాడారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు శ్వేత కుమారి పాఠశాలకు ఫోర్టేబుల్ అంప్లీ ఫైయర్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.






# బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో ను సన్మానించిన మండల మండల గ్రామపంచాయతీ సిబ్బంది

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం ఎంపీడీవో ఆఫీసులో బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో అబ్దుల్ వాజిద్ ను వీర్నపల్లి మండల గ్రామ పంచాయతీ సిబ్బంది యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం వీడ్కోలు సన్మానం నిర్వహించారు. అనంతరం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో బీరయ్యకు ఆహ్వానం పలుకుతూ సన్మానించారు. అనంతరం నూతనంగా ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన వేముల లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ సిబ్బంది యూనియన్ పాల్గొన్నారు.

# డంప్ యార్డ్ సమస్యపై ప్రత్యేక రోడ్ మ్యాప్

## - నిధుల మంజూరుకు సీఎం దృష్టికి తీసుకెళ్తా

## - వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ శివారులో బైపాస్ రోడ్డులో ఉన్న డంప్ యార్డ్ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక రోడ్ మ్యాప్తో ముందుకు వెళ్లనున్నట్లు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు వెల్లడించారు. కొత్తపల్లిలో తన ప్రజా కార్యాలయంలో బుధవారం బాధితులను కలసిన ఆయన మాట్లాడుతూ డంప్ యార్డ్ సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రూ. 50%-%100 కోట్లు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.మధ్యప్రదేశ్ సీనియర్ ఐఏఎస్ అధికారి నరహరితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.ఇండోర్ మాదిరిగానే ఇక్కడ ప్రత్యేక నిపుణుల బృందంతో అవగాహన సదస్సు నిర్వహించి పరిష్కార మార్గాలు సిద్ధం చేస్తామన్నారు.గత ప్రభుత్వాలు, బీజేపీ నేతలు సమస్యను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు.ఈ సమావేశంలో బాధితులు, స్థానిక కాలనీవాసులు, మాజీ కార్పొరేటర్లు కట్ల సతీష్, ఆకుల శ్రీనివాసు, మంగ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు హుజురాబాద్ కు కేంద్ర మంత్రి బండి సంజయ్ రాక

## - టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే బాల బాలికలకు ఉచితంగా సైకిల్ ఇచ్చే కార్యక్రమం కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం హుజురాబాద్ కు రానున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అధికారులు చేస్తున్న ఏర్పాట్లను బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మైదానాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ ఉచింగా సైకిళ్లను పంపణీ చేస్తున్నారని అన్నారు. ప్రధానమంత్రి కానుక" పేరుతో చేస్తున్న ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తో పాటుగా పలువురు అధికారులు, నాయకులు హాజరుకానున్నారనీ తెలిపారు. బండి సంజయ్ కుమార్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సాఆర్) నిధులతో వీటిని అందించనున్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి జిల్లా సెక్రెటరీ నరసింహరాజు మండల అధ్యక్షుడు రాముల కుమార్ హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు పట్టణ అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు ఆకుల రాజేందర్, మాజీ కౌన్సిలర్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అన్నదాతల అభివృద్ధికి కృషి

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

అన్నదాతల అభివృద్ధికి సహకార సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని సింగిల్విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో బుధవారం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి చేతుల మీదుగా దీర్ఘకాలిక రుణాలకు సంబందించి నారాయణ పూర్, బొప్పాపూర్, హరిదాస్ నగర్, ఎల్లారెడ్డి పేట చెందిన ఏడుగురు రైతులకు 38 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులు ఆర్థిక స్వావలంబన సాధించాలంటే వ్యవసాయం తో పాటు దాని అనుబంధ రంగాలైన డెయిరీ, గొర్రెలు, పట్టు పురుగులు, కోళ్ళపెంపకం, బోరు మోటార్ పైప్ లైన్, ల్యాండ్ డేవలప్మెంట్, కర్శక మిత్ర, ట్రాక్టర్, హీర్వేస్టర్లకు సహకార సంఘాల ద్వారా అందించే దీర్ఘకాలిక రుణాలు వాడుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు దొమ్మటి నర్సయ్య, నెవూరి వెంకట నరసింహారెడ్డి, రైతులు బుర్ర వేణి పర్శ రాములు, తమ్మన వేణి రాజయ్య, వట్టెల ప్రభాకర్, గడ్డం ఆనందం, కోనేటి ఎల్లయ్య, అంగూరి ఎల్లవ్వ, మొతె వేణుగోపాల్ రెడ్డి, సంఘ సెక్రటరీ కిషోర్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి

# పది సంవత్సరాల జైలు శిక్ష, 11,000 రూపాయల జరిమానా

**- కీలక తీర్పు చెప్పిన ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి నారాయణ**

**సూర్య జగిత్యాల**

మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడిపి ఒకరి మృతికి కారణమైన రోహిత్ అనే యువకునికి 10 సంవత్సరాల జైలు శిక్షతోపాటు 11000 రూపాయల జరిమానా విధిస్తూ జగిత్యాల ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి నారాయణ కీలక తీర్పు ఇచ్చారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ జిల్లా రాంపూర్ గ్రామానికి చెందిన కూనారం సునీల్ తేదీ 2021 జూన్ 13 న సాయంత్రం అతని స్నేహిత ులైన పల్లికొండ రోహిత్, ప్రవీణ్ తో కలిసి పని నిమిత్తం ధర్మపురి మండలం దోనూరు గ్రామానికి %ఝూ 01ూాం% 4346 అనే బైక్ పై వచ్చి పని ముగించుకుని వెళ్లే క్రమంలో పల్లికొండ రోహిత్ అతిగా మద్యం సేవించి తన స్నేహితులు వద్దన్నా వినకుండా వారిని బైక్ పై ఎక్కించుకొని ఆ జాగ్రత్తగా బైక్ నడపడం వల్ల దోనూరు గ్రామ శివారులో బైక్ అదుపుతప్పి కింద పడగా మధ్యలో కూర్చున్న సునీల్ అనే వ్యక్తి తలకు తీవ్రమైన గాయమై అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఈ విషయం గురించి మృతుని తండ్రి పోచన్న ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్.ఐ కిరణ్ కుమార్ నిందితుడి పై కేసు నమోదు చేసి విచారణ జరిపి ఛార్జ్ షీటు దాఖలు చేశారు.



అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లేశం తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి. ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ ఎస్. నారాయణ నిందితుడికి 10 సంవత్సరంలు జైలు శిక్ష, 11000/- వేల రూపాయల జరిమాన,ఈ యొక్క సంఘటన జరిగినప్పుడు నిందితుడు రోహిత్ కి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవటం తో లైసెన్స్ లేని వ్యక్తికి బైక్ ఇచ్చినందుకు వాహన యజమాని అయిన పల్లికొండ మల్లేశం కు 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడాన్ని తీవ్రంగా పరిగణిస్తా%శీ% అని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమా దాలు జరిగి ప్రాణాలు కోల్పో తున్నారు ఒకరి అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారనీ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. ఇట్టి కేసును పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాదారాలను, సాక్ష్యులను తగు రీతిలో కోర్టులో ప్రవేశ పెట్టి , శిక్ష పడ టానికి కృషిచేసిన పీపీ మల్లేశం , ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్.ఐ కిరణ్ కుమార్ , సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ రాజు, కిరణ్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను బుధవారం లబ్దిదా రులకు పంపిణీ చేయడం జరిగింది. ముందుగా చెప్పినట్లుగానే నియోజకవర్గానికి అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపిస్తా అని చెప్ప నేడు మరో 1500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కి మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాల నియోజకవర్గానికి రాష్ట్రంలోనే అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవడం గొప్పవిషయం. ఆయా గ్రామాల్లో మహిళలు స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నారపాక రమేష్,మాజి ప్రజాప్రతినిధులు నల్ల మహిపాల్ రెడ్డి,రిక్కల ప్రభాకర్,ఎడ్ల సుషిన్, ఎలగందుల అశోక్,బందెల రాజేశం,అజ్మీరా ప్రభాకర్, చుంచు నరేందర్,పర్వతం రమేష్,ఎనుమట్ల హరీష్, బద్ధి భీమన్న,బోడా సాగర్, నాయకులు రామకిస్టు గంగాధర్, జకినపెల్లి శ్రీనివాసరావు,చిర్నేని శ్రీనివాస్,దోసరపు శ్రీను, అడేపు రవి కుమార్,శీలం రమేష్,శీలం రవి,గాజర్ల రాంచందర్ గౌడ్,మైద%శీ% గాంగరాజం,సదాల అశోక్, సంకుటాల జలపతి,దండికే తిరుపతి,నూర వినోద్,చల్ల లక్ష్మణ్, పుర్కా రాంచందర్, బోడ నరేష్,గొడుగు కేశవులు, యశోద రమేష్, అప్పాల జలంధర్, నాయకులు కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యుల పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఆకస్మాత్తుగా తనిఖీ

**సూర్య బోయినపల్లి..**



మండలం కోరం, తడగొండ సబ్ సెంటర్ లను బుధవారం రోజున జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత సబ్ సెంటర్లోని అన్ని రికార్డులను పరిశీలించి, ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, ఇమినైజేషన్ డ్యూ లిస్టు రిజిస్టర్ , యు విన్ యాప్ లో వ్యాక్సినేషన్ చేసిన పిల్లల వివరాలు అప్డేట్ చేయాలని, వ్యాక్సిన్ వేసిన తర్వాత అరగంటసేపు పిల్లలను అబ్జర్వ్ చేయాలని, అలాగే సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, స్కూల్ ,హాస్టల్స్ ను తరచూ విజిట్ చేయాలని పిల్లలకు ఆరోగ్య సూచనలు ఇవ్వాలని, అసంక్రమిత వ్యాధులు బిపి,షుగర్ క్యాన్సర్ సంబంధించి న్యూ రిజిస్ట్రేషన్స్, ఫాలో అప్ రోజువారీగా చేయాలని, నేషనల్ ప్రోగ్రామ్స్ కి సంబంధించిన టీబీ, లెప్రసీ, తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి మందులు అందజేయాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సంపత్, జిల్లా టీబీ , లేప్రాసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిత, జిల్లా ఎన్సీడీ అధికారి డాక్టర్ రామకృష్ణ , ఏ ఎన్ ఎం వసంత ,ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## మండల పరిషత్ సమావేశాన్ని బహిష్కరించిన ఫీల్డ్ అసిస్టెంట్లు

**- పెండింగ్ వేతనాలు చెల్లించాలని నిరసన**

**- ఎంపీడీవో రాజేందర్ కు వినతి పత్రం అందజేత**

**సూర్య గంభీరావుపేట**

మండల పరిషత్ కార్యాలయ ంలో నిర్వహించిన సమావేశాన్ని బుధవారం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు బహిష్కరించి కార్యాలయం ముందు నిరసన తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల మూడు నెలలుగా వేతనాలు రాక కుటుంబ పోషణ భారంగా మారిందని, పిల్లలకు బుక్స్ కొనడానికి స్కూల్ ఫీజు చెల్లించడానికి కూడా డబ్బులు లేవని ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ వేతనాలు ఇప్పించగలరని, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో రాజేందర్, ఏపీఓ అరుణ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల శంకర్, కంటే ఎల్లం, దేవయ్య, అనిల్, శ్రీనివాస్, రాజం, రవికుమార్ తో పాటు పలువురు ఫీల్డ్ అసిస్టెంట్ల పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండలం చీమలకుంటపల్లి గ్రామంలో ఇటీవలరోడ్ ప్రమాదంలో మరనించిన బామండ్ల నరేష్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారికి 50 కిలోల బియ్యం అంధజేసారు. ఈ కార్యక్ర మములో గ్రామశాఖ అధ్యక్షుడు బామండ్ల ఆంజనేయులు సీనియర్ నాయకుడు కుసుంబ తిరుపతి, జంగిటి ప్రకాష్, దా నబోయిన లక్ష్మయ్య, పోలవేని మల్లేశం, కర్ర కొమురయ్య, బామండ్ల అనిల్, బామండ్ల కనుకయ్య,రాజయ్య,బాబు,నర్సయ్య,రమేష్,రాజయ్య,లక్ష్మయ్య,నర్సయ్య,తదిత రులు పాల్గోనడం జరిగింది.





## విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**- వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం**

**సూర్య బోయినపల్లి**

మండలం బూరుగుపల్లి గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని ,విద్యార్థులకు ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యం లో బహుమతుల ప్రదానం చేశారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి మెమెంటో, నోట్ బుక్ ,పెన్ ,ద్వితీయ, తృతీయ బహుమతి గెలుపొందిన వారికి కూడా మెమెంటో,నోట్ బుక్ ,పెన్ అందజేశారు. పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థికి నోట్ బుక్, పెన్ను అందచేశారు. ఈ సందర్భంగా ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ యొక్క ప్రాముఖ్యతను వారు భారత దేశ స్వాతంత్ర ఉద్యమం లో దేశం కోసం ఏ విధంగా పనిచేశారు తెలియజేయడం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు నేతాజీ ,అంబేద్కర్ ,స్వామి వివేకానంద, లాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో గాను కృషి చేశారని స్వాతంత్రం తీసుకురావడం లో ఆయన పాత్ర దేశ ప్రజలు మరువలేరని అని అన్నారు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన మహోన్నత పోరాట ధీరుడు నేతాజీ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆత్మీయ స్వచ్ఛంద ప్రధాన కార్యదర్శి బోయిని వేణు యాదవ్,ఉపాధ్యక్షులు ఎడ పల్లి వంశీ,నాయకులు గణేష్,అనిల్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలు పెరగాలి

**- డాక్టర్ వెంకట రమణ**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఆస్పత్రులలో సాధారణ ప్రసవాలు పెరగాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం చెల్పూర్ పి.హెచ్.సి ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం కింద అభ కార్డు జనరేట్ చేయాలని, దీర్ఘకాలిక వ్యాధులైన హైపర్ టెన్షన్, డయాబెటిస్ పేషెంట్లనులను గుర్తించి వారికి పరీక్షలు చేసి సకాలంలో చికిత్స అందాలని అన్నారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇంటింటికి జ్వర పీడుతులను ఉంటే సర్వే చేయాలని చెప్పారు. సిబ్బంది పని వేళలు పాటించాలని చెప్పారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, డాక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఉద్యోగులకు డిసిపిఓ వేధింపులు

**- మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసిన ఉద్యోగులు**

**- కలెక్టర్ ను విచారణకు ఆదేశించిన మహిళా కమిషన్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా బాల రక్షణ భవన్ అధికారి హరీష్ ఆ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులను వేధిస్తున్నాడంటూ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ మహిళ ఉద్యోగితో పాటు జిల్లా మహిళా సాధికారిక కేంద్రం సిబ్బంది రాష్ట్ర మహిళ కమిషన్ కు ఇటీవల ఫిర్యాదు చేశారు. స్పందించిన మహిళా కమిషన్ జిల్లా బాల రక్షక అధికారిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని నివేదిక పంపించవలసిందిగా జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. కాగా డిసిపిఓకు ఈ శాఖకు సంబంధించిన ఓ ఉన్నతాధికారి అండదండలు ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో మహిళ ఉద్యోగులను అనేక రకాలుగా వేధింపులకు గురి చేయడంతో పాటు మానసికంగా ఇబ్బందులకు గురిచేసినట్లు ఆరోపణలున్నాయి. గతంలో సైతం జిల్లా కలెక్టర్, సంక్షేమ అధికారితో పాటు అప్పటి ప్రభుత్వ విప్ ఇప్పటి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు సైతం పలుసార్లు ఫిర్యాదు చేసినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతుంది.

# పార్టీకి నిబద్ధంగా పనిచేసిన వారిని గుర్తించి నియామకాలు చేపడతాము

## - ఎమ్మెల్సీ, జిల్లా ఇన్‌చార్జ్ అద్దంకి దయాకర్ - జిల్లా కాంగ్రెస్ పునర్నిర్మాణ సన్నాహక సమావేశం

**సూర్య కరీంనగర్**

మానకొండూరులో జిల్లా కాంగ్రెస్ సంస్థాగత పునర్నిర్మాణ సమావేశం జిల్లా అధ్యక్షుడు, శాసనసభ్యుడు డా. కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ, జిల్లా ఇన్‌చార్జ్ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గం నుండి జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా స్థాయిలో ట్రెజరర్, అధికార ప్రతినిధి నియామకం, ప్రతి బ్లాక్‌కి ప్రధాన కార్యదర్శి, మండలానికి కార్య దర్శి, పార్టీకి నిబద్ధంగా పనిచేసిన వారిని కులాల వారీగా గుర్తించి నియామకాలు చేపడతామని...




సమన్వయకర్తల జాబితాలోని అందరికీ న్యాయం చేస్తామన్నారు."తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని ద్రోహించిన కేసీఆర్, కాంగ్రెస్ కార్యకర్తలే అతడిని ప్రజల మధ్య నుంచి తొలగించారు" అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ నాయిని రాజేందర్ రెడ్డి, శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,రుద్ర సంతోష్, సత్తు మల్లేశం, రహమతు హుస్సేన్, వైద్యుల అంజన్ కుమార్, వెలిచాలా రాజేందర్రావు, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఒడితల ప్రణవ్, ఊట్కూరు నరేందర్ రెడ్డి,కటకం మృత్యుంజయం,ఆరేపల్లి మోహన్, కోడూరి సత్యనారాయణ గౌడ్,బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఏం డి తాజ్,కర్ర సత్య ప్రసన్న రెడ్డి, ముత్యం శంకర్, కొరివి అరుణ్ కుమార్, బానోతు శ్రావన్ నాయక్, నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# అభివృద్ధి-సంక్షేమం జోడు గుర్రాలుగా కాంగ్రెస్ సర్కార్

## - ఎంసీసీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**సూర్య, చొప్పదండి**

పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా-సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాగంపేటలో గ్రామ ఇంచార్జి మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, గ్రామశాఖ అధ్యక్షుడు ఈర్ల స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నామన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం



సహకారంతో నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధిని జోడు గుర్రాలుగా పరుగులు పెట్టిస్తున్నామని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజాన పురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దసాని రంగన్న, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మునిగాల సుధాకర్ గౌడ్, మావురపు రాములు, చీకటి కుమారస్వామి, కదారి శంకర్, జక్కుల అనిల్ కుమార్, పెరుమాండ్ల రవి, దూస కైలాసపతి, కళ్యాణపు శ్రీనివాస్, జహంగీర్, కుందేళ్ళ బాలకిషన్, కల్లెం రవీందర్ రెడ్డి, బుస భీమయ్య, ఎండి.పాషా, ఎరుకల పరశు రాములగౌడ్, శ్రీనివాస్ గౌడ్, కనుకట్ల సురేష్, ఈర్ల.కుమార్, మామిడి శ్రావణ్, సింగసాని ఓదయ్య, ఐతరవేణి లచ్చయ్య, కోమల్ల అశోక్, దీకొండ రాజు,దీకొండ స్వామి, ఎలిగేటి శ్రీనివాస్,బొమ్మరవేణి భూమయ్య, ఆవుల రాజయ్య, ఉదుత రాజేశం, దీకొండ రత్నసాయి, జక్కుల జనార్ధన్, పల్లపు కుమార్, ఇరుకుల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**సూర్య, ఇల్లందకుంట**

కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సన జవేరియాతో కలిసి ఇల్లందకుంట మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, ఫార్మసీ రూమ్ ను, లేబర్ రూమ్ ను, రికార్డులను పరిశీలించారు. తనిఖీ లో భాగంగా ఆరోగ్యశాఖ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఎన్ సి డి క్లినిక్స్ ను పగడ్బందీగా నిర్వహించాలని, అందులో ఎన్ సి డి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించా లని, లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో



గుర్తించి టీబి వ్యాధి నిర్ధారణ కొరకు ఏ సి ఎఫ్ క్యాంపులను పెట్టి శాంపిల్స్ లను సేకరించాలని, అవసరం అనుకున్న వారికి ఎక్స్ రే తీయాలని, ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రతి మంగళ వారం శుక్ర వారం తప్పనిసరిగా నిర్వహించాలని అందులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని మహిళలందరూ పాల్గొనేలా చూడాలని, జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుక్రవారం సభ లో మహిళలందరూ పాల్గొనేలా ప్రోత్సహించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల మీద తీసుకోవాల్సిన జాగ్రత్తలు మీద డ్రైడే మీద ప్రజలకు అవగాహన కల్పించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆబా కార్డ్స్‌ను ఇంప్రూవ్ చేయాలని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సనా జవేరియా, వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, డిపిఒ స్వామి, శ్యామల సిహెచ్ఓ, హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనను నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకులు వినూత్న నిరసన

**సూర్య కరీంనగర్**



రైతు వ్యతిరేక కాంగ్రెస్ పాలనను నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకులు వినూత్న నిరసనకు చేశారు. చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలోని కొత్తపెల్లి ఎస్సారెస్పీ కాలువ నీరు లేక ఎండిపోవడంతో క్రికెట్ ఆడుతూ ప్రభుత్వ పాలనను ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎత్తిపోతల పథకం ద్వారా దిగువనున్న జలాలను ఎగువకు మళ్ళించి ఎస్సారెస్పీ వరద కాలువ ద్వారా లోయర్ మానేరు డ్యాం,మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ తదితర జిల్లాలకు నీరందించారని గుర్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నీళ్లు ఇచ్చే ఉండి అవకాశం ఉన్నా కూడా పంపు లను ఆన్ చేయకుండా వృధాగా దిగువకు విడుదల చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సాగు త్రాగునీటికి ఇబ్బంది గురిచేస్తున్నారని మండిపడ్డారు నాలుగు రోజుల్లోగా నీటిని విడుదల చేసి రైతులకు అందించకపోతే భారీ ఎత్తున రైతులతో ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,మాజీ జడ్పిటిసిలు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్**



మానకొండూర్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,మాజీ జెడ్పిటిసి తాళ్ల పల్లి శేఖర్ గౌడ్ జన్మదిన వేడుకలు మానకొండూర్ లోని పల్లె మీద చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణుల మధ్య బుధవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు భారీ కేక్ కోసి స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల మధు, ఎరుకుల శ్రీనివాస్ గౌడ్,రామంచ గోపాల్ రెడ్డి, ఆడప శ్రీనివాస్, గుర్రం కిరణ్ గౌడ్,దండబోయిన శేఖర్,శాతరాజు యాదగిరి,ఎద్ల సతీష్, సందీప్, అనిల్,రమేష్,శేఖర్ తదితరులు ఉన్నారు.

# ఉచిత కంటి పరీక్షా శిబిరం

**సూర్య కరీంనగర్**



ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి మార్గదర్శనంలో, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటోనామస్), కరీంనగర్‌లో ఉచిత కంటి పరీక్షా శిబిరం ఘనంగా నిర్వహించబ డింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అఫ్జర్ ఉస్మానియా ముఖ్య పాత్ర పోషించారు.ఈ శిబిరాన్ని నేషనల్ సర్వీస్ స్కీమ్ (NSS) కోఆర్డినేటర్లు డా.మొగిలే, డా.శ్రావంతి, డా.లక్ష్మణ్ రావు సమర్థవంతంగా నిర్వహించారు.వాసన్ ఐకేర్ హాస్పిటల్ సహకారంతో ఈ శిబిరం నిర్వహిం చబడింది. వారి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అజయ్, ప్రముఖ నేత్ర వైద్యులు డా. ప్రశాంత్ ఉచితంగా వైద్య సేవలు అందించారు.కంట్రోల్లర్ ఆఫ్ ఎక్జమినేషన్ డా.శ్రీనివాస్ రెడ్డి,కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డా.మనోజ్ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు ఈ శిబిరంలో చురుకుగా పాల్గొన్నారు. పరీక్షలు పూర్తైన వారికి అవసరమైన వారికి కళ్లద్దాలు వాడాలని సూచించారు.ఈ శిబిరం ద్వారా కళాశాల విద్యార్థులు, సిబ్బంది కన్నుల ఆరోగ్యంపై అవగాహన పొందారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో సేవా దృక్పథాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని ప్రిన్సిపాల్ డా.వరలక్ష్మి తెలిపారు.

# మొక్కలను నాటుదాం-వాటిని సంరక్షిద్దాం

## - ధనపురి సాగర్

**సూర్య కరీంనగర్ టౌన్**



హామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక శాతవాహన యూనివర్సిటీ ఆఫ్ ఫార్మసిటికల్స్ కాలేజీలో "ప్రతి ఒక్కరం మొక్కలను నాటుదాం వాటిని కాపాడే బాధ్యతను స్వీకరిద్దాం" అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీ శైలం చేతులమీదుగా ఆవిష్కరించినట్లు సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించి అవి చెట్లు లాగా మారే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని తెలిపారు. ఈ మధ్యకాలంలో పెరిగిన చెట్లను కూడా విద్యుత్తుకు తీగలకు అడ్డంగా ఉన్నాయని వాటిని తొలగించడం జరుగుతుంది. దీని గురించి ఆలోచించి ఆ చెట్లను నరకకుండా చూడాల్సిన బాధ్యతను అధికారులు గుర్తించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ అర్చన, సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్, సంస్థ సభ్యురాలు డాక్టర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల అధోగతికి కారణం బీఆర్ఎస్ ప్రభుత్వమే

## - మేడిపల్లి సత్యం

**సూర్య కరీంనగర్ టౌన్**



గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గ్రామీణ అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించక, సర్పంచులు ఆర్థికంగా కుంగిపోయారని మాజీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శించారు. కరీంనగర్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీదేవి పల్లి మాజీ సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి భర్త రవిని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బిల్లు లు చెల్లించకపోవడం వల్ల అప్పుల బారిన పడిన సర్పంచులు ఆత్మహత్యా యత్నాలకు పాల్పడటం చాలా దురదృష్టకరం. విజయలక్ష్మి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ ఒత్తిడితో అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టారు. వారి కుటుంబానికి నేను స్వంత ఖర్చులతో మెరుగైన వైద్యం అందిస్తాను. రాష్ట్రంలో అన్ని మాజీ సర్పంచులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, గంగాధర్ మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# మహానంది" అవార్డు గ్రహీతకు ఘనసన్మానం...

## - మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణకాంత్ యాదవ్

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బొంగు మల్లేశం యాదవ్‌ను గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమ కొండ కృష్ణకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండల కమిటీ బుధవారం ఘనంగా సన్మానించారు. మల్లేశం యాదవ్ ఇటీవల తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో మహా నంది అవార్డు సొంతం చేసుకున్నాడు. దీంతో యాదవ మండల కమిటీ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.